రేపు రగ్బీ జిల్లాస్థాయి జట్టు ఎంపిక

టెక్కలి : ఈ నెల 15, 16 తేదీల్లో గుంటూరు జిల్లా బాపట్లలో జరుగు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు జిల్లాస్థాయి జట్టు ఎంపిక ఈ నెల 10న టెక్కలిలో నిర్వహించనున్నామని అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డొంకాన రామకృష్ణ, పొన్నాల పార్వతీశంలో ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే జిల్లా జట్టు ఎంపికకు మహిళలకు, పురుషులకు వేర్వేరుగా ఎంపిక చేస్తామని అన్నారు. ఈ ఎంపికకు హాజరు కావాల్సిన క్రీడాకారులు తమ ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు, తీసుకొని ఆర్గనైజింగ్ కార్యదర్శి బాదానా నారాయణరావుని సంప్రదించాలని కోరారు.

శభాష్ పోలీస్

చెక్‌పోస్టు వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్‌పి రాధిక (ఫైల్)

- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు
- ఎన్నికల సమయంలో కఠోర శ్రమ
- పక్కా ప్రణాళికలతో ముందుకు సాగిన వైనం
- అన్ని విభాగాల సమన్వయంతో కార్యాచరణ

సార్వత్రిక ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసులు విజయం సాధించారు. ఎన్నికల కోడ్ మొదలైన నాటి నుంచి కౌంటింగ్ వరకు జిల్లాలో ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసింది. హోంగార్డు నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు రాత్రీ పగలు తేడా లేకుండా శాంతిభద్రతల విషయంలో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు.

ప్రజాశక్తి- శ్రీకాకుళం క్రైమ్

ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి పోలీసులు ప్రణాళికాబద్ధంగా పనిచేశారు. ఎన్నికల్లో అత్యంత కీలక ఘట్టాలైన పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంతంగా ముగియడంలో పోలీసు యంత్రాంగం కీలకపాత్ర పోషించింది. ఇందుకోసం హోంగార్డుల నుంచి ఎస్‌పి వరకు తీవ్రంగా శ్రమించారు. సుమారు 2,500 మంది సిబ్బంది రెండు నెలల పాటు చెమటోడ్చారు. ఎక్కడా లాఠీఛార్జి అన్న పదమే వినబడకుండా ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారు. ఒకవైపు ఎన్నికల విధులు, మరోవైపు పార్టీల సభలు, సమావేశాలకు అనుమతులు, ముఖ్య నేతల పర్యటనలకు పటిష్ట బందోబస్తు కల్పించారు.

ప్రణాళికాబద్ధంగా ముందుకు...

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పట్నుంచే ఎస్‌పి జి.ఆర్ రాధిక పక్కా ప్రణాళికలతో ముందుకు సాగారు. పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో ఎక్కడా ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోలేదు. దీంతో ఇటు జనం, అటు పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. మే 13న నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం రెండు వేల మంది పోలీసులను వినియోగించారు. 11 పారామిలటరీ బృందాలు, రెండు ప్లాటూన్ల కేంద్ర బలగాలను మోహరించారు. మొబైల్ పెట్రోలింగ్ పార్టీలతో పాటు సిఐ, డిఎస్‌పి, అదనపు ఎస్‌పి స్థాయి అధికారులతో స్పెషల్ స్టాటిక్ ఫోర్స్, క్విక్ యాక్షన్ బృందాలను నియమించారు. సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలపై ముందుగానే డేగకన్ను పెట్టారు. అన్ని మండలాల్లోనూ పోలీసు కవాతులు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి ఎన్నికల సమయంలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా 4,624 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేయడంతో పాటు వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. పలు పార్టీలతో, నాయకులతో సమావేశాలు నిర్వహించి శాంతిభద్రతలకు సంబంధించిన సూచనలు చేశారు. చెక్‌పోస్టులు, సిసి కెమెరాలను ఏర్పాటు చేసి జిల్లాలో మద్యం, నగదు తరలింపుపై పూర్తిస్థాయిలో నిఘా పెంచారు. ఎస్‌పి రాధిక, ఎఎస్‌పిలు ప్రేమకాజల్ ఎప్పటికప్పుడు చెక్‌పోస్టుల తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, ప్రశాంత వాతావరణంలో వారి ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత

ఎచ్చెర్లలోని శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఆ ప్రాంతమంతా మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అదనంగా ఒక వలయంలో పోలీసులతో భద్రత కల్పించారు. ఇందుకోసం 1459 మంది పోలీసులను వినియోగించారు. వీరితో పాటు ఒక కంపెనీ సిఐఎస్‌ఎఫ్, ఎపిఎస్‌పి ఒక ప్లాటూన్ బెటాలియన్ అదనపు బలగాలు బందోబస్తు నిర్వహించాయి. పోలీసు సిబ్బంది ఎండను సైతం లెక్క చేయకుండా చెక్‌పోస్టుల వద్ద పహారా కాశారు. కౌంటింగ్‌కు వెళ్లే ప్రతిఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పటిష్ట బందోబస్తుతో పాటు రక్షక్ వాహనాలు, స్పెషల్ పార్టీ పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశాయి. పోలీసులు కౌంటింగ్ ప్రక్రియను ఛాలెంజ్‌గా తీసుకుని ప్రశాంత వాతావరణంలో ముగిసేలా చర్యలు చేపట్టారు. కౌంటింగ్ కేంద్రాలతో పాటు జిల్లావ్యాప్తంగా సెక్షన్ 30, 144 సెక్షన్ అమలు చేశారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.

సమన్వయంతో సజావుగా నిర్వహించాం

పోలింగ్ ముందు నుంచి కౌంటింగ్ వరకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాం. ఒక్కచోట కూడా లాఠీఛార్జి గానీ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు గానీ చోటుచేసుకోలేదు. నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టగలిగాం. సభలు, సమావేశాలకు అనుమతులు, కీలక నేతల పర్యటనలతో పాటు పటిష్ట నిఘా, అన్ని శాఖల సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించగలిగాం.

- జి.ఆర్ రాధిక, ఎస్‌పి

కేంద్రమంత్రిగా రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీకి ఇచ్చే మంత్రి పదవుల్లో రామ్మోహన్ నాయుడుకు కేబినెట్ హోదా లభించింది. యువత, సామాజిక తరగతి, పార్టీ విధేయత వంటి సమీకరణాల నేపథ్యంలో ఆయన్ను ఈ పదవి వరించింది. శ్రీకాకుళం ఎంపీగా వరుసగా మూడుసార్లు ఎన్నికైన ఆయన అందరితో కలుపుగోలుగా ఉండడం, చొరవ, సమస్యలను లోక్‌సభలో ప్రస్తావించడం వంటివి ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. ఆ గుర్తింపే కేంద్రమంత్రి పదవి దక్కేలా చేసింది. రామ్మోహన్ నాయుడు తండ్రి ఎర్రన్నాయుడు గతంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. కీర్తిశేషులు వాజ్‌పేయి మంత్రివర్గంలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా పనిచేశారు. దీంతో తండ్రీ తనయులిద్దరూ కేంద్రమంత్రులుగా పనిచేసిన రికార్డును సొంతం చేసుకున్నారు. తొమ్మిదో తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంత్రివర్గంలో రామ్మోహన్ నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రామ్మోహన్ నాయుడుకు ప్రాధాన్యత గల శాఖ దక్కే అవకాశముందన్న ప్రచారం సాగుతోంది.

విలియమ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్

శాస్త్రీయ విద్యతో సృజనాత్మకత

- ప్రభుత్వానికి, విద్యార్థులకు ఎస్‌ఎఫ్‌ఐ వారధి
- డిప్యూటీ డిఇఒ విలియమ్

ప్రజాశక్తి - ఆమదాలవలస

విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం గల విద్యనందిస్తూ వారిలో సృజనాత్మక శక్తిని వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరముందని టెక్కలి డిప్యూటీ డిఇఒ విలియమ్ అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని చింతాడలో గల జి.ఎల్ ఫంక్షన్ హాల్‌లో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈనెల 15వ తేదీ వరకు నిర్వహించే ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతులు సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, విద్యార్థులకు మధ్య వారధిగా ఎస్‌ఎఫ్‌ఐ పనిచేస్తోందన్నారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ఎస్‌ఎఫ్‌ఐ ముందుంటుందన్నారు. రాష్ట్రంలో యువత మత్తు పదార్థాలకు బానిస అవుతోందని, దీని కట్టడికి ప్రభుత్వపరంగా చేస్తున్న కృషికి ఎస్‌ఎఫ్‌ఐ తోడ్పాటు మరింత ఉపయోగపడిందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ నాయకులు, విశ్రాంత డిప్యూటీ డిఇఒ కొత్తకోట అప్పారావు మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావం నుంచి విద్యారంగంలో నెలకొన్న సమస్యలు, విద్యార్థుల హక్కుల కోసం ఎస్‌ఎఫ్‌ఐ అలుపెరుగని పోరాటం చేస్తోందని చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఈ శిక్షణా తరగతులు దోహదపడతాయన్నారు. నిష్ణాతులైన ప్రొఫెసర్లు విద్యార్థులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే విద్యారంగ వ్యతిరేక నిర్ణయాలపై ఎస్‌ఎఫ్‌ఐ పోరాడుతోందన్నారు. గత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోవడంతో విద్యార్థుల ప్రతిఘటనను ఎదుర్కొన్నారని, కొత్తగా ఎన్నికైన ప్రభుత్వాలు విద్యారంగానికి, విద్యార్థులకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. విద్యా వ్యవస్థను నాశనం చేసేదిగా ఉన్న నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాఠశాలల విలీనాన్ని ఆపాలన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ ఆలోచన అనే అంశాన్ని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బోధించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు నవిత, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.చందు, బి.హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మూఢ విశ్వాసాలు ఆటంకం

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఆధునిక ప్రపంచంలో శాస్త్ర, విజ్ఞానరంగాలు అభివృద్ధి చెందుతున్నా నేటికీ మూఢ విశ్వాసాలు ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్ అన్నారు. మూఢ నమ్మకాలను వీడి శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలన్నారు. నగరంలోని పెద్ద రెల్లివీధి మున్సిపల్ స్కూల్‌లో రెండో రోజు శనివారం వేసవి వినోద కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రీయ దృక్పథంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా విద్యనభ్యసించాలని సూచించారు. మూఢ నమ్మకాలు అభివృద్ధికి ఆటంకమన్నారు. శాస్త్రీయ విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతిఒక్కరూ తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు విద్య ముఖ్య సాధనమని, అందువల్ల ప్రతిఒక్కరూ చదువులో పోటీతత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక విద్యా విభాగం రాష్ట్ర కన్వీనర్ గొంటి గిరిధర్, కోశాధికారి వి.ఎస్ కుమార్, పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు ఎం.ఆదినారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న శివాజీ

అప్పలరాజుకు పెద్ద శిక్ష పడాలి

మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ

ప్రజాశక్తి - పలాస

గత ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి వచ్చినప్పట్నుంచీ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పాల్పడిన వేధింపులు అంతా ఇంతా కాదని మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ తెలిపారు. తన కుమార్తె గౌతు శిరీషను చాలా వేధింపులకు గురిచేశారని చెప్పారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ శిరీషపై తప్పుడు ప్రచారం, తప్పుడు పోస్టులు పెట్టి వేధిస్తుండడం తో ఒక రాజకీయ నాయకునిగా, ఆడ బిడ్డ తండ్రిగా ఎంతో బాధపడ్డానన్నారు. అరాచకాలు, అవమానాలు, వేధింపులను ఎదుర్కొని శిరీష అప్పలరాజుపై విజయం సాధించడం గొప్ప విషయమన్నారు. తన కుమార్తెను హింసించిన ఆయనకు అంతకంటే పెద్ద శిక్ష పడాలని కోరుకుంటు న్నానని చెప్పారు. ఓటమిపాలైన అప్పలరాజు అప్పుడే అబద్ధాలు చెప్పడం ప్రారం భించారని, ప్రజలు గుణపాఠం చెప్పినా మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మ్యాన్ ఆఫ్ ఆది మ్యాచ్‌గా నిలిచారని కొనియాడారు. దారితప్పిన వ్యవస్థను చంద్రబాబు నాయుడు బాగుచేస్తారన్న నమ్మకం ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే బాధ్యత ఆయన తీసుకుంటారని చెప్పారు. కిడ్నీ ఆస్పత్రి ఆలోచన చంద్రబాబుదేనని, అక్కడ స్థలాన్నీ టిడిపి ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసి శంకుస్థాపన చేస్తే, అప్పలరాజు తన ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. కిడ్నీ ఆస్పత్రి ప్రస్తుతం డయాలసిస్ కేంద్రంగానే నడుస్తోందని, పరిశోధన చేసేందుకు ఒక్క పరికరమైనా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తన హయాంలో ప్రారంభించిన డయాలసిస్ కేంద్రం పరికరాలు ఆస్పత్రిలో పెట్టి, అదే తాము చేసిన అభివృద్ధి అని అప్పలరాజు చెప్తున్నారని విమర్శించారు. పలాసను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి తాను సహకారం అందిస్తానన్నారు. సమావేశం లో టిడిపి నాయకులు వజ్జ బాబూరావు, పీరుకట్ల విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, దువ్వాడ శ్రీకాంత్, టంకాల రవిశంకర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి నలుగురు వైసిపి కౌన్సిలర్లు!

ఇచ్ఛాపురం: రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, టిడిపి తీర్థం పుచ్చుకునేందుకు నలుగురు వైసిపి కౌన్సిలర్లు సిద్ధమవు తున్నట్లు తెలిసింది. వైసిపి ఘోర పరాజయం పాలవడంతో ఇంకా ఆ పార్టీలో కొనసాగితే వార్డులో అభివృద్ధి పనులు చేపట్టలేమని అధికార పార్టీలోకి జంప్ అయ్యేదుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. టిడిపికి చెందిన నాయకులతో రాయబారాలు నడుపుతున్నారు. మున్సిపాల్టీలో నేతృత్వం వహిస్తున్న వైసిపికి చెందిన ఒక నాయకుని తీరు, ఏకపక్ష నిర్ణయాలు నచ్చక ఆ పార్టీ పెద్దల దృష్టికి విషయాన్ని గతంలో తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని చెప్తున్నారు. ఇంకా అదే పార్టీలో కొనసాగితే పరిస్థితిలో మార్పు ఉండదని, పార్టీ మారడమే సమస్యకు పరిష్కారమని వారు భావిస్తున్నట్లు తెలిసింది. ఆ నలుగురు కౌన్సిలర్లతో పాటు కేడర్‌నూ టిడిపిలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాల్టీలో టిడిపి పాగా వేయాలని ఆ పార్టీ నాయకులు గట్టి పట్టుదలతో ఉన్నారు. దీంతో వారు కూడా పావులు కదుపుతున్నారు.

జీడికి మద్దతు ధర ప్రకటించాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

జీడి పిక్కలకు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించాలని జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని అక్కుపల్లిలో జీడి రైతు సంఘం కమిటీ అధ్యక్షులు మడ్డు రాఘవులు అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 80 కేజీల జీడిపిక్కల ప్రస్తుత ధర ఎంత ఉందో సంబంధిత ప్రభుత్వ జిఎస్‌టి అధికారులు కానీ, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కానీ, కాష్యు మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ కానీ, అధికారికంగా ప్రకటించలేదని అన్నారు. దీంతో జీడి రైతులు గందరగోళానికి గురై నష్టానికి తమ జీడి పిక్కలను తెగనమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధితశాఖ పరిస్థితిని చక్కదిద్దాలని కోరారు. జీడి పంటకు ధర నిర్ణయించకుండా రెండు, మూడు నెలలకు బదులు అమ్మకాలు చేయరాదని రైతులకు విజ్ఞప్తి చేశారు. ముందుగా ఈనాడు దినపత్రిక అధినేత రామోజీరావు మృతికి శ్రద్ధాంజలి ఘటించి తమ ప్రగాఢమైన సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కోనేరు గురయ్యా, కుత్తుం వినోద్, ఎంపల్ల జోగారావు, కామేష్, బత్తిని లక్ష్మీనారాయణ, కొర్ల హేమారావు చౌదరి, లండ రామలింగం, తమ్మినేన భాస్కరరావు, కాదు పురుషోత్తం, మద్దిల రామారావు, పిట్ట చంద్రశేఖర్, బైపల్లి రామకృష్ణ నాయుడు, డి.గిరిజపతి, సాతుపల్లి కామేశ్వరరావు, ఎంపల్ల గిరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

విరిగిన ఫ్యాన్ రెక్కలు

వీక్షణం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు చెల్లాచెదురయ్యాయి. జిల్లాలో కనీసం ఒక్క సీటునూ గెలవలేక ఆ పార్టీ ఘోర ఓటమిని మూటగట్టుకుంది. మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశలు పెట్టుకున్న నేతల ఆశలు పటాపంచలయ్యాయి. జిల్లాలోని అన్ని స్థానాలనూ గెలవలేకపోయినా కనీసం సగం సీట్లనైనా గెలుచుకుంటామని భావించిన పార్టీ కేడర్‌కు ఊహించని ఫలితాలు షాక్‌కు గురిచేశాయి. వైసిపి ఘోర పరాజయానికి నేతలు నేల విడిచి సాము చేయడమే ప్రధాన కారణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి వంటి అంశాలను పక్కనపెట్టి కేవలం సంక్షేమ పథకాలనే నమ్ముకుంటే ఫలితం ఎలా ఉంటుందో చవిచూశారు. గడప గడపకూ వెళ్లిన నాయకులు అంతా ఘనంగా ఉందని మురిసిపోయారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సమన్వయకర్తలు ప్రజల్లో ఉండాలంటూ వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన గడప గడపకూ మన ప్రభుత్వమూ బెడిసికొట్టింది. ఇంటింటికీ వెళ్లి ఆ ఇంటిలో ప్రభుత్వం ద్వారా కలిగిన మేలు ఏమిటో లెక్కలతో కరపత్రాలు పంచినా ప్రజలు కనికరించలేదు. గడప గడపకూ కార్యక్రమంలో ప్రజల ఆదరణ బ్రహ్మాండంగా ఉందని, ఇక పార్టీకి తిరిగే లేదనుకుని గెలుపు ఊహల్లో విహరించారు.

వైసిపి అభ్యర్థుల ప్రచారమూ సంక్షేమ పథకాల చుట్టూనే సాగింది. ఐదేళ్లలో నియోజకవర్గానికి ఫలానా పనిచేశామని గానీ ఈ కారణాల వల్ల పనులు చేయలేకపోయామని చెప్పిన పరిస్థితి ఎక్కడా కనిపించలేదు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు పారకపోవడంతో పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు ఇక్కడి నేతలూ మునిగారు. ఆపద్ధర్మ సిఎం జగన్మోహన్‌రెడ్డి అమరావతి నుంచి గానీ వేరే చోట బహిరంగ సభ నుంచి గానీ బటన్ నొక్కడం, ఇక్కడ వైసిపి ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు అందించడం ఇలా ఐదేళ్లుగా ఇదే తంతు కొనసాగింది. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వం నుంచి నిధులు రప్పించి నియోజకవర్గం అభివృద్ధి చేద్దామన్న ఆలోచన కనీసం స్ఫురించలేదు. ఎన్నికల్లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గట్టెక్కిస్తాయని అతి విశ్వాసం కనబరిచారు. దాని ఫలితమే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయానికి దారితీసింది.

వైసిపి ఓటమికి అటు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహంతో పాటు అభ్యర్థుల పైనా అంతేస్థాయి వ్యతిరేకత ఉందన్న చర్చ నడుస్తోంది. వైసిపి ఐదేళ్ల పాలనలో ఒక్క సాగునీటి ప్రాజెక్టునూ పూర్తి చేయలేకపోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వంశధార ప్రాజెక్టు దాదాపు 90 శాతం, ఆఫ్‌షోర్ రిజర్వాయర్ సుమారు 50 శాతం పూర్తయినా దాన్నీ ఈ ఐదేళ్ల కాలంలో పూర్తి చేయలేకపోయారు. నదుల అనుసంధానం పనులూ అసంపూర్ణంగానే ఉన్నాయి. జిల్లాలో ఐదేళ్ల పాటు పూర్తి పదవిని అనుభవించిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, రెండున్నర ఏళ్ల పాటు మంత్రి పదవిని ధర్మాన గానీ వాటిని పూర్తి చేయకుండా తమ సొంత పనులను చక్క పెట్టుకున్నారన్న విమర్శలను మూటగట్టుకున్నారు. పలాసలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి,కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసినా వైద్యులు, వైద్య సిబ్బంది మౌలిక వసతులు కల్పించలేదు. 2019 ఎన్నికల సమయంలో కాశీబుగ్గ రైల్వే బ్రిడ్జిని పూర్తి చేస్తామని మాజీ మంత్రి ఇచ్చిన హామిని అటకెక్కించారు. శాసనసభాపతి తమ్మినేని సీతారాం తండ్యాం, లైదాంలో కనీసం ఎత్తిపోతల పథకానలు పూర్తి చేయలేకపోయారు. మాజీ మంత్రి ధర్మాన, మాజీ శాసనసభాపతి తమ్మినేని నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే శ్రీకాకుళం ఆమదాలవలస రోడ్డు మూడేళ్ల అయినా పూర్తి చేయకపోవడంతో జనం ఆగ్రహం ఓట్ల రూపంలో కనిపించింది.

సొంత ఇమేజ్, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉంటే పార్టీల ప్రభంజనం ఉన్నా నెట్టుకొచ్చిన పరిస్థితిని మనం గతంలో చూశాం. 2009 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ గాలి వీచినా ఇచ్ఛాపురం నుంచి టిడిపి ఎమ్మెల్యేగా పిరియా సాయిరాజ్ ఒక్కరే గెలిచారు. 2019 ఎన్నికల్లో వైసిపి ప్రభంజనంలోనూ టెక్కలి నుంచి కింజరాపు అచ్చెన్నాయుడు, ఇచ్ఛాపురం నుంచి బెందాళం అశోక్ విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో కూటమి ప్రభంజనంలో వైసిపి అభ్యర్థులు కొట్టుకుపోయారు. సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని అతి విశ్వాసం, ఎన్నికల్లో ప్రచారంలో వాటిపై తప్ప అభివృద్ధి అంశాల జోలికి వెళ్లకపోవడంతో ఘోరంగా ఓటమిపాలయ్యారు. వీటితో అధికారం ఉందన్న అహకారంతో కొందరు నేతలు నోరుపారేసుకోవడంతో ఎన్నికల్లో జనం ఛీత్కరించారు. కూటమి తరుపున కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు వైసిపి నేతల ఘోర ఓటమిని గుణపాఠంగా తీసుకుని ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారిస్తారని ఆశిద్దాం.

టిటిడికి నిమ్మతొర్లాడ బెల్లం

ఆమదాలవలస: తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదం తయారీకి మండలంలోని నిమ్మతొర్లాడ నుంచి సంప్రదాయ పద్ధతుల్లో ప్రకృతి సేద్యం ద్వారా ఉత్పత్తి చేసిన బెల్లాన్ని వినియోగించడం హర్షణీయమని భారత జాతీయ కళలు, వారసత్వ సంస్థ (ఇంటాక్) కన్వీనర్ నూక సన్యాసిరావు అన్నారు. ఆర్గానిక్ పద్ధతుల్లో తయారవుతున్న బెల్లం ప్రాశస్త్యం గురించి తెలుసుకునేందుకు ఇంటాక్ బృందం నిమ్మతొర్లాడను శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా బెల్లం తయారీ రైతు నక్క దామోదర్రావు మాట్లాడుతూ ఆర్గానిక్ పద్ధతుల్లో చెరుకును సంప్రదాయ పద్ధతుల్లో పండించి వారసత్వం విధానంలో బెల్లం తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అంతటా ఆర్గానిక్ బెల్లం శాంపిల్స్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం పరిశీలించి నిమ్మతొర్లాడ బెల్లాన్ని వినియోగించేందుకు సమ్మతించిందని తెలిపారు. ఈ మేరకు ఈ గ్రామ రైతులు టిటిడికి బెల్లం సరఫరా చేస్తున్నారని, త్వరలో తానూ పంపనున్నట్లు తెలిపారు. సంప్రదాయ వారసత్వ ఆరోగ్యప్రద ఆహార ఉత్పత్తులను వినియోగ దారులు ప్రోత్సహించాలని ఇంటాక్ కో-కన్వీనర్ వావిలపల్లి జగన్నాథనాయుడు అన్నారు. ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు పండించడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఆరోగ్యకర ఆహారాన్ని సమాజానికి అందించవచ్చునని ఇంటాక్ శాశ్వత సభ్యులు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సహజ రైతు ఉత్పత్తిదారుల సిఇఒ సి.సత్యనారాయణ, కొరపాం సర్పంచ్ సేపాన సత్తిరాజు పాల్గొన్నారు.

NOTICE

To,
Siripurapu Chakra Kumar
(PAN: DHBPS4664),
Managing Partner
M/s Shree Balaji Udyog,

M/s Shree Balaji Udyog, a partnership firm incorporated vide partnership deed dated September 1, 2014 with principal place of business at D.No 6-1-30, 1st Floor, Palakonda Road, Near Gandhi Park, Srikakulam – 532001.

I, P.S. Mastan Rao, second partner of the said firm have been unable to reach you since more than the past 9 years. I have no role or knowledge of any operations of the firm. You have been the sole operator of the firm since the beginning and it has come to my knowledge that you have failed to discharge liabilities including statutory dues to ESI Authorities.

I understand that all written communications addressed to you have been returned undelivered and you have absconded from fulfilling your responsibilities and duties as the Managing Partner of the Firm.

In this regard, this notice has been published to inform you of the dissolution of the said partnership firm w.e.f. September 1, 2015 as I have no knowledge in any of the operations of the firm.

I am in no way liable or personally responsible for the acts that have been committed by you in the past.

In case of any objections, contact me **on or before July 15, 2024 at tellhindustan@gmail.com** and **tellmastan@gmail.com** or in writing.

P.S. MASTAN RAO
Ph: +919000103366

ప్రజాశక్తి
www.prajasakti.com

బాధితులకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న ఎస్‌ఐ షరీఫ్

సెల్‌ఫోన్లు అప్పగింత

ప్రజాశక్తి- పలాస

రైలులో చోరీకి గురైన సెల్‌ఫోన్లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు శనివారం అప్పగించారు. ఈ సందర్భంగా పలాస రైల్వేస్టేషన్ జిఆర్‌పి పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ షరీఫ్ శనివారం విలేకరులతో మాట్లాడారు. రైలు ప్రయాణికులు మొత్తం 18 మంది తమ సెల్‌ఫోన్లు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేశారని తెలిపారు. తమ సిబ్బంది నిరంతరం నిఘా పెట్టి దొంగలను పట్టుకుని వారి వద్ద నుంచి సెల్‌పోన్ల రికవరీ చేశామన్నారు. ఈ మేరకు బాధితులకు వాటిని అప్పగించామన్నారు. రూ.5.04 లక్షలు విలువ చేసే సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రైలులో మొబైల్స్ చోరీ జరిగితే సంబంధిత ఇఎంఐ నంబరుతో సహా తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు హెచ్‌సి కోదండరావు, ఎం.సంతోష్‌కుమార్, పి.రమేష్, దేవేంద్రనాథ్. టి.తేజ, లోకనాథం పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న పెదబాబు తదితరులు

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

గార మండలం కోసర్లపాడుకు చెందిన పర్ల ఎరకయ్య కుటుంబానికి రూ.15 వేల ఆర్థికసాయాన్ని లాస ఫౌండేషన్స్ మెంబర్, సర్పంచ్ అరవల పెదబాబు శనివారం అందజేశారు. ఎరకయ్య గత ఆరు నెలలుగా పినాకిల్ హెచ్‌సిజి ఆస్పత్రిలో త్రోట్ కేన్సర్‌తో బాధపడుతున్నాడు. వారి ఆర్థిక పరిస్థితి బాగోలేక పోవడంతో వారు ఆర్థికసాయం కోసం పెదబాబును సంప్రదించగా వెంటనే స్పందించి లాసా ఫౌండేషన్ ద్వారా రూ.15 వేలు ఆర్థికసాయం అందజేశారు. లాసా ఫౌండేషన్ మెంబర్ పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి, ఆలయ అభివృద్ధికి సందర్శకులు శనివారం రూ.2లక్షలకుపైగా విరాళాలు అందజేశారు. విశాఖపట్నంకు చెందిన దుర్గ వైష్ణవి కుటుంబసభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం అనివేటి మండపంలో ఇఒ చంద్రశేఖర్‌ను కలిసి రూ. లక్ష విలువ చేసే రెండు ఏసిలను అందజేశారు. అలాగే రాజమండ్రికి చెందిన వేదనబట్ల భాస్కరశర్మ, రామలక్ష్మి దంపతులు ఆలయాన్ని సందర్శించి వారి తల్లిదండ్రులు వేదనభట్ల వెంకట సూర్య నారాయణమూర్తి, సత్యవతి జ్ఞాపకార్థం నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,011 విరాళం అందజేశారు. దాతలకు ఇఒ చంద్రశేఖర్ జ్ఞాపికలను అందజేశారు.

10న అరసవల్లి హుండీ లెక్కింపు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో హుండీ ఆదాయాన్ని ఈనెల 10న లెక్కించనున్నట్లు ఆలయ ఇఒ ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలోని అనివేటి మండలంలో సోమవారం ఉదయం 9గంటలకు హుండీలను తెరుస్తామన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల మండలి చైర్మన్ ఇప్పిలి జోగి సన్యాసిరావు, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, గ్రామ పెద్దల సమక్షంలో హుండీలను తెరవనున్నట్లు తెలిపారు. ఆలయ సాంప్రదాయ బద్ధంగా కార్యక్రమం జరగనుందని వివరించారు.

'గుప్త'కు పలువురు పరామర్శ

టెక్కలి : టెక్కలి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ టంకాల బాలగంగాధర్ గుప్త తల్లి టంకాల జగదాంబ మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేస్తు గుప్తని శనివారం పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, వర్తక వాణిజ్య సంఘం అధ్యక్షులు లాడి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు పేరాడ తిలక్, బంగారు వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బెలుసోంటి నగేష్, లాడి శ్రీనివాసరావు, బిఎస్‌జెఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కోత మురళీధర్, దవళ కృష్ణారావు, చింతాడ గణపతి, ఆబిషేక్, బమ్మిడి విశ్వనాథం పరామర్శించారు.

కొనసాగుతున్న దీక్ష

కవిటి: కొత్త ప్రభుత్వంలోనైనా తమ సమస్యలు పరిష్కారిస్కరించాలని బెంతు ఒరియాలు డిమాండ్ చేశారు. తమ బిడ్డల భవిష్యత్, భరోసా కోసం బెంతు ఒరియాలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 164వ రోజుకి చేరుకున్నాయి. ఈ దీక్షలో రాజపురానికి చెందిన బెంతుఒరియాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెంతు ఒరియా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సుమన్ బిసాయి మాట్లాడుతూ బెంతు ఒరియాలకు గుర్తింపు లేకపోవడంతో విద్యార్థుల ఉన్నత చదువులు, నిరుద్యోగుల ఉపాధి గాల్లోపెట్టిన దీపంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి దుదిస్టి మజ్జి, లోకు బిసాయి, రాజేష్ బిసాయి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని మెట్టూరులో ఉన్న అయ్యప్ప ట్రేడర్స్ విత్తనాల షాపును మండల ఎఒ ఎన్.శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వరి విత్తనాల నమూనాలు సేకరించారు. దీనిని తిరుపతిలో ఉన్న ప్రాంతీయ కోడింగ్ కేంద్రానికి పంపించారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన వరి విత్తనాలు ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించడానికి ఏర్పాట్లు చేస్తోందన్నారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈయన వెంట వ్యవసాయ విస్తారణాధికారి బూడిద రమేష్ ఉన్నారు.

రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌కు కిలో విత్తనానికి రూ.10 చొప్పున రాయితీపై విత్తనాలు ఇవ్వడానికి రైతుల పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. మండలంలో 27 రైతు భరోసా కేంద్రాల్లో ఈ ప్రక్రియ మొదలు పెట్టామని అన్నారు. ఈ నమోదు కోసం రైతులు ఆధార్ నంబరు తీసుకొని సంబంధిత రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. ఎకరానికి బస్తా 25, 30 కేజీ చొప్పున గరిష్ఠంగా రైతుకు 4 బస్తాలు ఇస్తామని అన్నారు. మండలంలోని 9 రకాల వరి విత్తనాలు 1507 క్వింటాళ్లు కేటాయించామన్నారు. గిరిజన గ్రామాల రైతుల కోసం 90 శాతం రాయితీపై మరో 420 క్వింటాళ్లు వరి విత్తనాలు ఉన్నాయని అన్నారు. పేర్లు నమోదు చేసుకున్న రైతులకు విత్తన సంస్థ ద్వారా రెండు రోజుల్లో విత్తనాలు అందజేస్తామని అన్నారు. విత్తనాలు తీసుకున్న తరువాత రైతులు తప్పనిసరిగా మొలక శాతం పరీక్ష చేసుకొని పొలంలో చల్లుకోవాలన్నారు. మొలక శాతం 80 శాతం కంటే తక్కువ వస్తే వెంటనే సంబంధిత రైతు భరోసా కేంద్రంలో తెలియజేయాలని సూచించారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎఒ శ్రీనివాసరావు

సంయమనం పాటించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

వైసిపి నాయకులు, కార్యకర్తల కవ్వింపు చర్యలపై టిడిపి క్యాడర్ సంయమనం పాటించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల తరువాత అక్కడక్కడా జరుగుతున్న వైసిపి కవ్వింపు చర్యలు, దాడులపై టిడిపి నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు అధికారులు శాంతి భద్రతలు అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నిలిచిన పోర్టు వాహనాలు

ప్రజాశక్తి- టెక్కలి

మూలపేట పోర్టు నిర్మాణం నేపథ్యంలో టెక్కలి పట్టణం మీదుగా రాకపోకలు సాగిస్తున్న పోర్టు వాహనాల నిలిచిపోయాయి. ఎన్నికలు ముగిసిన వెంటనే పోర్టు వాహనాల రాకపోకలకు టిడిపి నాయకులు అడ్డుకుంటారనే సమాచారం మేరకు పోలీసులు భారీగా మోహరించారు. అయితే అప్పట్లో ఏ రకంగాను అలజడి లేకపోవడంతో యథావిధిగా వాహనాలు తిరిగాయి. ఫలితాలు వెలువడిన వెంటనే అచ్చెన్నాయుడు విజయోత్సవ ర్యాలీ సందర్భంగా పోర్టు వాహనాలు తిరగకూడదని ఆదేశించిన నేపథ్యంలో టెక్కలి పట్టణం మీదుగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోర్టు వాహనాలు ఇష్టారాజ్యంగా తిరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు జరుగుతున్నాయని టిడిపి నాయకులు పలు సందర్భల్లో వాపోయారు. వీటిపై ఎమ్మెల్యే ఏమి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

మాట్లాడుతున్న నీలవేణి, ఉదయ్‌కుమార్

ప్రజా తీర్పు గౌరవిస్తాం

వజ్రపుకొత్తూరు: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని, అదే సమయంలో ఇవిఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానం ఉందని ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి, వైసిపి సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్‌లు ఆరోపించారు. మండలంలోని పల్లిసారథిలో శనివారం విలేకరులతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత లేదన్నారు. ఒకవేళ వ్యతిరేకత ఉందని అనుకుంటే మరీ 11 స్థానాలకు పడిపోయినంతగా లేదన్నాని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికీ మేలు జరిగిందన్నారు. వైసిపి సిద్ధం సభలు విజయవంత మయ్యాయని గుర్తు చేశారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి కనిపించింది అనేది వాస్తవమని అన్నారు. నూతన ప్రభుత్వానికి నిర్మాణాత్మకంగా మద్దతు ఇస్తామని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టే గౌతు శిరీషకు సూచించారు.

విగ్రహాలకు పాలాభిషేకం

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు

వజ్రపుకొత్తూరు: సార్వత్రిక ఎన్నికల కోడ్ పూర్తయిన నేపథ్యంలో మాజీ సిఎం ఎన్‌టి రామారావు, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు టిడిపి మండల నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. మండలంలోని వజ్రపుకొత్తూరు, అక్కుపల్లిలోని విగ్రహాలకు శనివారం ముసుగులు తొలగించి పాలాభిషేఖం నిర్వహించారు. ఐదేళ్లుగా రాష్ట్రానికి పట్టిపీడించిన జగన్మోహన్‌రెడ్డి డిపాజిట్లు కోల్పోయి బొక్కబోర్లా పడ్డారని అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు సూరాడ మోహనరావు, ప్రధాన కార్యదర్శి కర్ణి రమణ ఉపాధ్యక్షులు అరసవిల్లి ఉమా మహేశ్వరరావు, కృష్ణారావు, నెయ్యిల సూర్య నారాయణ, కె.హేమసుందరావు, హేమ సుందరరావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ధనుంజయ

నవధాన్యాల సాగుతో లాభాలు

ప్రజాశక్తి- పోలాకి

ఖరోఫ్ సీజన్‌కు ముందు నవధాన్యాలు సాగు చేయడం వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ప్రకృతి వ్యవసాయం జిల్లా ఎడిషినల్ డిపిఎం ధనుంజయ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం జి.రాజారావు అధ్యక్షతన నవధాన్యాలు సాగు-నేల తల్లి బాగు కార్యక్రమంలో భాగంగా రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవధాన్యాలు సాగుతో భూమిలో పలు పోషకాలు కలిగి భూమి సారవంతంగా మారుతుందని తెలిపారు. ఈ నవధాన్యాలు 18 రకాల విత్తనాలు తోలకరి వర్షాలకు ముందు ఎకరాకి పది కేజీల వంతున వేసి 45 రోజులు తరువాత దుమ్ము చేసి పోలంలో మురగపెడితే షోషకాలు పెరుగుతాయని పేర్కొన్నారు. తద్వారా భూమి సారవంతంగా మారి వరి పంట దిగుబడిలు పెరుగు తాయని సూచించారు. ఈ నవధాన్యాలు విత్తనాలు పది కేజీల ప్యాకెట్లు వెలుగు కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, కావలిసిన రైతులు వెలుగు అధికారులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఎపిఎం రాజారావు, ఎన్ఎఫ్ ఎ.బాబిజీ, గోవిందరెడ్డి, రమణ, సీతారామయ్య పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి- నరసన్నపేట

అంబేద్కర్ యూనివర్సిటీ విడుదల చేసిన ఆరో సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో స్థానిక ఎల్‌విఆర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ సెమిస్టర్‌లో బి.రోజా 9.73 (ఎంపిసి), ఆర్.సాత్విక్ 9.73 (సిబిజడ్) టౌన్ ఫస్ట్ తెచ్చుకున్నారు. కె.కుమారి 9.47, టి.ఉష 9.30, సిహెచ్.హిమని 9.20 (సిబిజడ్), కె.అస్విని 9.20, ఎం.రోహిణి 9.07, కె.మౌళి 9.07, ఎం.సాయిప్రియా, 9.0, డి.విజయలక్ష్మి 8.77, బి.కాంలో డి.సురేస్ 8.50 (బిఎ) ఈ గ్రేట్ పాయింట్ సాధించారన్నారు. వీరికి కళాశాల ఎడి జి.వి.జగన్నాథరావు, ప్రిన్సిపాల్, సెక్రటరీ ఎల్.లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు అభినందించారు.

సోంపేట : డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక సంస్కార భారతి విద్యార్థులు మంచి ప్రతి చూపినట్లు కరస్పాండెంట్ ఎన్.దాసు ఒక ప్రకటనలో తెలిపారు. బెహరా రేవతి 9.30 పాయింట్లు, బి.ఆదర్శ 9.13 పాయింట్లు, కె.నందు 9.13 పాయింట్లు, డి.రమ్య, డి.భార్గవిలో 9 పాయింట్లు చొప్పున మార్కులు సాధించారన్నారు. వీరితోపాటు సుమారు 50 మంది విద్యార్థులు 8 పాయింట్లకు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరు అందరికీ ఆయనతోపాటు ఆధ్యాపకులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని పాతర్లపల్లిలో లావేరు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సహకరించి ఓట్లు వేసిన ఎచ్చెర్ల నియోజకవర్గం ప్రజానీకానికి, వైసిపి నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఉండాలని, రానున్న రోజుల్లో కార్యకర్తలకు వారి కష్టసుఖాల్లో అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం సాగిద్దామని, అందరం సమిష్టిగా పని చేద్దామని, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, ఏ సమయంలోనైనా మీకు తోడుగా ఉంటానన్నారు. లావేరు ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పిటిసి మీసాల సీతం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు దన్నాన రాజీనాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి మీసాల శ్రీనువాసరావు, వైస్ ఎంపిపి లుకలాపు శ్రీనువాసరావు, వైస్ ఎంపిపి ప్రతినిధి అలుపన నారాయణరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కంది నాని, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు గొర్లె అప్పలనాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి- పోలాకి

దోమలు పెరగకుండా పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని పోలాకి పిహెచ్‌సి వైద్యాధికారి నల్లి రవికుమార్ అన్నారు. మలేరియా వ్యాధి వ్యతిరేక మారోత్సవాలు సందర్భంగా మండలంలోని వెదుర్లవలస ఉపాధి కూలీలకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పరాన్నజీవి మానవునికి ఆడ ఎనఫిలిస్ దోమ కరవడం ద్వారా వ్యాప్తి చెందుతుందని వివరించారు. ఈ వ్యాధి సోకిన వెంటనే సకాలంలో చికిత్స తీసుకోవాలని, లేకుంటే కిడ్నీ, హృదయం, మెదడు తదితర అవయవలకు సంక్రమించి ప్రాణాపాయం సంభవించునని తెలిపారు. మురుగు మురికి నీటి కుంటలపై వేస్ట్ ఇంజిన్ ఆయిల్ జల్లి దోమ లార్వాలకు శ్వాస అడకుండా చేయవచ్చునని అన్నారు. కార్యక్రమంలో ఈశ్వరమ్మ, శేఖర్‌బాబు, లక్ష్మి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రవికుమార్

వైసిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

రాజన్న(ఫైల్)

మండలంలోని అక్కువరానికి చెందిన వంజంగి రాజన్న (37) శనివారం మృతి చెందారు. ఈయన వైసిపికి వీరాభిమానిగా పనిచేసిన కార్యకర్త. మే 13న జరిగే ఎన్నికల్లో బూత్ ఏజెంట్‌గా పనిచేశాడు. అయితే ఈనెల 4న కౌంటింగ్‌లో వైసిపి గెలవకపోవడంతో ఆ రోజు నుంచి భోజనం, మంచినీరు కూడా తాగకుండా మూడు రోజుల పాటు ఉండడంతో శనివారం కుప్ప కూలిపోయాడు. కుటుంబ సభ్యులు జిల్లా ఆస్పత్రికి తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి- బూర్జ

కన్నమ్మ (ఫైల్)

మండలంలోని అల్లెనకు చెందిన శతాధిక వృద్ధురాలు మృతి చెందింది. గ్రామానికి చెందిన వండాన కన్నమ్మ (105) శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఐదు తరాలు చూసినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. శతాధిక వృద్ధురాలు అయినప్పటికీ కుటుంబ సభ్యులతో పాటు గ్రామ స్తులతో కూడా కలివిడిగా ఉంటూ చివరివరకు ఎంతో సంతోషంగా గడిపారని గ్రామస్తులు తెలిపారు. ఆమె మృతితో గ్రామంలో విషాదఛాయలు అలము కున్నాయి.

నేత్రాలు సజీవం

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

లక్ష్మణరావు (ఫైల్)

శ్రీకాకుళం పట్టణంలో నివాసముంటున్న సారవకోట మండలం సవర శివరాంపురానికి చెందిన తంప లక్ష్మణరావు(38) కిడ్నీ సమస్యతో శనివారం మృతిచెందాడు. మండలం రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో లక్ష్మణరావు నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకుని కుటుంబ సభ్యులు తంపా ఆది రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావుకు తెలియజేశారు. దీంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ద్వారా లక్ష్మణరావు కార్నియాలు రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఐ టెక్నీషియన్ పి.సుజాత, ఉమాశంకర్ సేకరించి విశాఖలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. లక్ష్మణరావు మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, దుర్గా శ్రీనివాస్, సభ్యులు అభినందించారు. నేత్రదానం చేయాలనుకునే వారు 78426 99321 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

14న ప్రపంచ రక్తదాన దినోత్సవం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురష్కరించుకుని ఈనెల 14న రెడ్‌క్రాస్ నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చైర్మన్ పి.జగన్మోహనరావు ఒక క్రటన విడుదల చేశారు. 13న రక్తదానంలో యువత పాత్ర అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు రెడ్‌క్రాస్ కార్యాల యంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

పిఎసిఎస్ కార్యవర్గం రాజీనామా

ప్రజాశక్తి- పొందూరు

వైసిపి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ మండల పిఎసిఎస్ కార్యవర్గం శనివారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. పిఎసిఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి కొంచాడ రమణమూర్తి, డైరెక్టర్లు బొమ్మాళి శేషగిరి, గూనాన కృష్ణలు పిఎసిఎస్ సిఇఒ పాపినాయుడు, జిల్లా సహకార బ్యాంకు అధికారికి, జిల్లా కో-ఆపరేటివ్ జనరల్ మేనేజర్‌కు రాజీనామాపత్రాలు అందజేశారు.

ఇంటర్ సిఇసి, ఎంఇసి సీట్ల భర్తీ

రణస్థలం: మండలంలోని కొండ ములగాం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ మీడియం గ్రూప్‌లో మిగిలిన ఇంటర్ సిఇసి, ఎంఇసి సీట్ల భర్తీ ఈనెల 10, 11 తేదీల్లో నేరుగా అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహించబడునని ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు.

శ్రీకాకుళం అర్బన్ : నివాళ్లర్పిస్తున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

రామోజీరావుకు నివాళి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో శనివారం ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు పార్థివ దేహానికి పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు నివాళ్లర్పించారు.

రామోజీరావు పత్రికా రంగానికి చేసిన సేవలు మరువ లేనివని పలువురు అభిప్రాయపడ్డారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో రామోజీరావు సంతాప సభ స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన నిర్వహించారు. తెలుగు పత్రికారంగానికి ఆయన అందించిన సేవలను కొనియడారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు గేదెల ఇందిరా ప్రసాద్, పిజి గుప్తా, ఎస్.జోగినాయుడు, బి.వి. రవిశంకర్, జి.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు

బహుముఖ ప్రజ్ఞాశాలి, అక్షర యోధుడు రామోజీరావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని జనసేన నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

అక్షర యోధుడు రామోజీ

మీడియా మొఘల్‌గా జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి గాంచిన అక్షర యోధుడు రామోజీరావు అని, ఆయన మృతి పత్రికారంగానికి తీరని లోటని జర్నలిస్టు సంఘాల నాయకులు కొంక్యాన వేణుగోపాల్, శాసపు జోగినాయుడు అన్నారు. నగరంలోని అంబేద్కర్ జంక్షన్‌లో ఉన్న రెవెన్యూగెస్ట్‌హౌస్‌లో రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మార్గదర్శి మేనేజర్ శ్రీనివాసరావు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

కొత్తూరు: ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతికి కూటమి నాయకులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, ఆగతముడి బైరాగి నాయుడు, ఎద్దు దాసునాయుడు, గాంధీలు నివాళ్లర్పించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు శ్రీనివాసరావు, కన్నయ్య, జయరాజ్, పడాల వెంకట కృష్ణ, ముగితి కృష్ణ రాజ్, వాసు తదితరులున్నారు.

పొందూరు: మండలం టిడిపి కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి, నివాళ్లర్పించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు అనకాపల్లి చిన్నరంగా, బలగ శంకర భాస్కరరావు, మాజీ సర్పంచ్ ముగడ తవిటి నాయుడు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రణస్థలం: ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో రామోజీరావు సంతాప కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముప్పిడి సురేష్, లంక శ్యామలరావు, బెండు మల్లేష్, ఆనందరావు, జగన్నాథం నాయుడు, అప్పలదొర, తోటయ్య దొర, భానోజీనాయుడు, భువనేశ్వర్‌రావు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం తీరనిలోటని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. జర్నలిజానికి ఈనాడు, ఈటీవీ ద్వారా చక్కని గుర్తింపును తీసుకువచ్చారన్నారు. అలాగే రామోజీ రావు మృతికి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీ రావు, సువ్వారి గాంధీ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పోలాకి : టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

టెక్కలి రూరల్ : స్థానిక ప్రెస్‌క్లబ్‌లో రామోజీరావు చిత్రపటానికి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కూన సుదర్శనరావు, గనియా శ్రీనివాసరావు, వి.కీర్తికుమార్, కోట రాముర్రెడ్డి, రమణ, మార్పు పద్మలోచన, ఈశ్వరరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

కవిటి: జనసేన పార్టీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లోల్ల రాజేష్, జన సైనికులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

మెళియాపుట్టి : స్థానిక టిడిపి కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి మాజీ ఎంపిపి చలానా మోహనరావు, టిడిపి మండల మాజీ అధ్యక్షులు ఎ.రాజశేఖర్‌రెడ్డి, టిడిపి మహిళా జిల్లా ఉపాధ్యక్షులు బూర్ల లలిత కుమారి, తెలుగు యువత మండల అధ్యక్షులు బసవ పరమేశ్వర్‌రెడ్డి, పట్టుపురం ఎంపిటిసి నంబాల వెంకట్రావు, జాడిపల్లి ఎంపిటిసి కదంబల పైడిరాజు, అగ్గాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

టెక్కలి : టెక్కలి బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు దివ్వల వివేకానంద, సుదర్శన సినిమా థియేటర్ యజమాని సత్తారు వెంకటరమణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డు గ్రహీత, సంఘ ఉపాధ్యక్షులు, దూసి ఆంధ్రాస్టాలిన్ ప్రజా చైతన్య కళా సమితి నిర్వాహకులు చిలుకు కృష్ణారావు, ఉత్తరకవాటం గణపతి, మూల తాతయ్య, బమ్మిడి కృష్ణారావు, మల్లారెడ్డి పద్మనాభం, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోకర నారాయణరావు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.

కోటబొమ్మాళి: టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, కోరాడ పెద్ద గోవింద్, చిన్నగోవింద్, రాంకుమార్, ముత్తురాజు, నర్సింగరావు, మెట్ట మోహన్, దేవాది సింహాద్రమ్మ, గంగు సుదర్శనరావు, నౌగాపు నాగరాజు, అనపాన శ్రీనివాస్, ఇరానీ రాజు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

ఇచ్ఛాపురం : బెల్లుపడ వద్ద ఉన్న టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కాళ్ల ధర్మారావు, కాళ్ల జయదేవ్, సహదేవ్‌రెడ్డి నందిగాం కామేశ్వరరావు, సుభాష్ రౌలో, కాళ్ల అర్జున్ రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

పలాస : స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి గౌతు శివాజీ, వజ్జ బాబూరావు, పి విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ గాలి కృష్ణారావు, దువ్వాడ శ్రీకాంత్, బి.నాగరాజు, సప్ప నవీన్, టంకాల రవి శంకర్ గుప్తా, మల్లా శ్రీనివాసరావు, చంద్రమౌళి డొక్కరి శంకర్ రామోజీరావు చిత్రపటానికి నివాళ్లర్పించారు.

కంచిలి : స్థానిక టిడిపి కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి టిడిపి నాయకులు మాదిన రామారావు, పి.పురుషోత్తంరెడ్డి, ఎం.ప్రదీప్, వూనా రవిలు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

సోంపేట : మండలంలోని కొర్లంలో స్థానిక జాగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యాన తామాడ వాసుదేవరావు, రామ్ బుడ్డి జానకిరామ్, రత్నాల శ్రీనివాసరావు, రత్నాల వెంకటరమణ, పి.ప్రతాప్, ఎస్.సంతు, పి.జానీ రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

ఎరువుల వాడకంలో యాజమాన్య పద్ధతులు

ప్రజాశక్తి- రణస్థలం

వ్యవసాయానికి నేల, నీరు, విత్తనం తర్వాత ఎరువులు ప్రధాన అవసరం. రైతులు అధిక దిగుబడులే లక్ష్యంగా నిపుణుల సూచనలను పక్కనపెట్టి ఇబ్బడిముబ్బడిగా ఎరువులను వాడుతున్నారు. పక్క పొలంలో రైతు ఒక యూరియా బస్తా వాడితే నేను రెండు వాడి అధిక దిగుబడులు సాధిస్తానని పోటీకి పోయి పెట్టుబడి ఖర్చు పెంచుకుంటూ పోతున్నారు. ఇలా చేయడం వలన ఎరువులు వృథా అవ్వడమే కాకుండా అవి మొక్కలకు లభించని రూపంలోకి మారి భూమిలోకి చేరుకుంటాయి. ఇలా కాకుండా రైతులు ఎరువుల యాజమాన్యంపై సరైన అవగాహన పెంచుకొని వ్యవసాయ అధికారులు సిఫార్స్ చేసిన ఎరువులను సరైన విధానంలో వాడటం వలన ఎరువుల వృథాను అరికట్టి పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుంటూ అధిక దిగుబడులను సాధించవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

సరైన సమయం: ఎరువులను సరైన సమయంలో వినియోగిస్తే సత్ఫలితాలు ఉంటాయి. మన పెద్దలు చెప్పి నట్లు అదను చూసి భూమి పదును మీద ఉన్నప్పుడు వేయడం వలన వృథా తగ్గి వినియోగం పెరుగుతుంది.

సరైన ఎరువు రకం: పంటకు ఆ సమయానికి సరైన ఎరువును ఎన్నుకోవడం వలన వృథా, పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి.

సరైన ప్రదేశం: ఎరువులను భూమిలో ఎక్కడపడితే అక్కడ కాకుండా నిపుణుల సూచనల మేరకు సరైన ప్రదేశంలో వేస్తే సద్వినియోగం జరిగి వృథాను అరికట్టవచ్చు. మొక్కకు మరీ దగ్గరగా, దూరంగా కాకుండా మొక్క వేరు వ్యవస్థకు అందుబాటులో ఉండేలా వేయాలి.

సరైన మోతాదు: వ్యవసాయ నిపుణుల సిఫార్సు మేరకు ఎరువులను పంటకు సరైన మోతాదులో వేయడం వలన అధిక దిగుబడులను సాధించవచ్చు. తక్కువగా వేసినా, మరీ ఎక్కువగా వేసినా దాని వలన సరైన ప్రయోజనం ఉండదు.

ఎరువుల వాడకంలో సూచనలు పాటించాలి

వేసవి కాలంలో భూసార పరీక్షలు చేయించుకొని భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా సిఫార్సు చేసిన ఎరువులను వాడాలి. రసాయన ఎరువులతో పాటు సేంద్రియ, జీవన, పచ్చిరొట్ట పైర్ల ఎరువులను వాడాలి. ఇలా ఎరువుల సమతుల్యత పాటించడం వలన నేల సారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులను పొందవచ్చు. నీటి నాణ్యత, పంటకాలం, పంటల సరళిని బట్టి ఎరువులను వాడుకోవాలి.

సమస్యాత్మక భూములపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి జిప్సమ్, సున్నం, పచ్చిరొట్ట పంటల ఎరువులు, సూక్ష్మపోషకాలను వేసుకొని నేలలోని లోపాలను సరిచేసుకోవాలి. పంట నాటిన/విత్తిన రెండు వారాలలోపే మొత్తం భాస్వరం ఎరువులను పంటలకు వేయాలి. పైపాటుగా భాస్వరం ఎరువులను వాడ కూడదు. ఇలా చేయడం వలన పెట్టుబడి ఖర్చులను తగ్గించడమే కాక ఎరువుల వృథాను అరికట్టవచ్చు. నత్రజని, పొటాష్ ఎరువులను పూతదశకు ముందే వేసుకోవాలి. అవసరాన్ని బట్టి మాత్రమే యూరియాను పంటకు వేసుకోవాలి. మోతాదుకు మించి యూరియా వాడటం వలన చీడపీడల ఉధృతి ఎక్కువై పంటల దిగుబడి తగ్గుతుంది. సిఫారసు చేసిన మొత్తం నత్రజని ఎరువులను ఒకే దఫాలో కాకుండా మూడు దఫాలుగా (నాటిన/విత్తిన తర్వాత, శాఖీయ దశలో, పూతకు ముందు) వేయడం వలన పంటకు ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చు. ఎరువులను సిఫారసు చేసిన మోతాదు కంటే ఎక్కువగా వాడటం వలన సారవంతమైన నేలలు సారాన్ని కోల్పోయి సమస్యాత్మక భూములుగా మారే అవకాశం ఉంది. పంటలకు స్థూల పోషకాలతో పాటు సూక్ష్మపోషకాలను కూడా అందించాలి. ఈ సూక్ష్మపోషకాలను పంటలకు స్ప్రే రూపంలో అందించాలి. సూక్ష్మ పోషకాలను మొక్కలపై పిచికారీ చేయడం ద్వారా పోషకాలను మొక్క త్వరగా గ్రహిస్తుంది.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

ఎడ్యుకేషన్ స్పెషల్

Advt. Feature
8 పేజీలు శ్రీకాకుళం జిల్లా ఆదివారం 9-6-2024

విరాజిల్లుతున్న విద్యారంగం

- అందుబాటులో ఎల్‌కెజి నుంచి పిజి విద్య
- వైద్య, వ్యవసాయంతో పాటు సాంకేతిక కోర్సులు
- పెరిగిన ప్రయివేట్ భాగస్వామ్యం
- అడ్డూ అదుపూ లేని కార్పొరేట్ దోపిడీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సిక్కోలులో విద్యారంగం విరాజిల్లుతోంది. 1990వ దశకంలో ఉన్నత విద్య, మెరుగైన చదువుల కోసం ఇతర ప్రాంతాల వైపు చూసే పరిస్థితి ఉండగా, ప్రస్తుతం జిల్లాలోనే ఆ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఎల్‌కెజి నుంచి పిజి వరకు ఇక్కడే చదువుకునే అవకాశాలు లభించాయి. ఇంజినీరింగ్, వైద్యం, వ్యవసాయం, సాంకేతిక కోర్సులు అభ్యసించేందుకు అవకాశం కలిగింది. ప్రయివేట్ భాగస్వామ్యం పెరగడమూ కొంతమేర అవకాశాలను పెంచింది. విద్యార్థులు వారి సౌకర్యాన్ని బట్టి ప్రయివేట్ కళాశాలల్లో చేరి తమ లక్ష్యాలను కొనసాగించడానికి దోహదపడింది. ప్రభుత్వ యాజమాన్యంలో సీట్లు దొరకని మరికొంతమంది ప్రయివేట్ కళాశాలల్లో చదువుకునే అవకాశాలు పెరిగాయి. కార్పొరేట్ విద్యాసంస్థల (మిగతా...2లో)

కార్పొరేట్ల కబ్జాలో ఇంటర్ విద్య

ఇంటర్ విద్యా వ్యాపారం మూడు పువ్వులు పదహారు కాయలుగా విలసిల్లుతున్నది. దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆరు నుండి పది లక్షల కోట్ల రూపాయల విద్యా వ్యాపారం జరుగుతుండగా, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో లక్షన్నర కోట్ల రూపాయల కార్పొరేట్ విద్యా వ్యాపారం వర్ధిల్లితున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేట్ విద్యాసంస్థల ఇంటర్ వ్యాపారం ప్రతి సంవత్సరం 12 శాతం వృద్ధితో ఇతర అన్ని రంగాల కంటే వేగంగా విస్తరిస్తున్నది. విద్య అనే ఖరీదైన సరుకును కొనలేక పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక కష్టాల్లో, మానసిక ఆందోళనల్లో కూరుకుపోతున్నాయి. ప్రభుత్వ రంగంలో ఉపాధి అవకాశాలు అడుగంటడం, వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడం, వృత్తులు క్షీణించడం, మాల్స్ పోటీకి చిన్న, మధ్యతరహా వ్యాపారాలు మూతపడడం, మధ్యతరగతి ప్రజల ఆశలు, ఆకాంక్షలు, ఆందోళనలు, కార్పొరేట్ విద్యాలయాల వ్యాపార ప్రకటనలు కలిపి విద్యా వ్యాపారానికి బలమైన పునాదులు వేశాయి. ఈ పునాదులపై నిర్మిస్తున్న విద్య ఖరీదైన సరుకుగా మారింది. ఆ సరుకును కొనడం భవిష్యత్ తప్పనిసరి అవసరంగా మార్చేశారు. ఈ పరిస్థితి కార్పొరేట్ విద్యాసంస్థలకు వరంగా...పేద, మధ్యతరగతి ప్రజలకు శాపంగా... విద్యార్థులకు యమపాశంగా తయారయింది.

కార్పొరేట్ కబ్జాకు బలైన ఇంటర్ విద్య

2023లో దేశవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు సుమారు రూ.ఏడు లక్షల కోట్ల విద్యావ్యాపారం జరిగింది. అందులో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రూ. లక్ష 12 వేల కోట్ల విద్యా వ్యాపారం జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందులో 78 శాతం ఇంటర్మీడియట్ విద్యదే కావడం తీవ్ర ఆందోళనకరం. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం విద్యార్థులు సుమారు 29.50 లక్షల మంది వుండగా, అందులో 15.35 లక్షల మంది విద్యార్థులు కార్పొరేట్ సంస్థల్లో చదువుతున్నారు. గుర్తింపులేని ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య కలిపితే 60 నుండి 72 శాతం వుంటుంది. ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రభుత్వ కాలేజీలు 439, ఎయిడెడ్ 131 (వీటిని మూత వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ప్రయత్నం చేసింది.) వుండగా, ప్రైవేట్ కాలేజీలు మాత్రం 1550 పైగా ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వ కళాశాలల్లో గత 10-15 సంవత్సరాలుగా ఏ విధమైన నియామకాలు జరగలేదు. ఉన్న లెక్చరర్లను పిల్లల సంఖ్య సాకుతో ఇతర కళాశాలలకు పంపించివేసి కొన్ని కాలేజీలను శాశ్వతంగా మూసివేశారు. విశాలమైన కళాశాలలు, సమర్థులైన అధ్యాపకులు, ల్యాబ్‌లు, ఆటస్థలాలు, సామాజిక, రాజకీయ చైతన్య కేంద్రాలుగా నాడు విలసిల్లిన ఇంటర్ కళాశాలలు నేడు పాడుబడిన బూత్ బంగ్లాల్లాగా మారుతున్నాయి. గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వాలు కుట్రపూరితంగా ప్రభుత్వ ఇంటర్ విద్యను నాశనం చేసి, కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించాయి. ఈ సంస్థల్లో లాభపడిన వారు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, కార్పొరేట్ ఆసుపత్రుల నిర్వహణ, వివిధ వ్యాపారాల్లో భాగస్వాములుగా వుండడమే కాక కొందరు రాజకీయాల్లోకి జొరబడ్డారు. మరికొందరు అధికార పార్టీలతో సర్దుబాటు చేసుకుంటూ తమ వ్యాపారానికి అడ్డులేకుండా చేసుకుంటున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొత్తలో వైసిపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలపై ముఖ్యంగా నారాయణ విద్యా సంస్థలపై చేసిన హడావుడిలో రాజకీయ కోణమే తప్ప విద్యా ప్రైవేటీకరణను అడ్డుకోవాలనే చిత్తశుద్ధి లేనట్లు అనుభవం చెబుతున్నది.

ఫీజులను నియంత్రించలేని ప్రభుత్వ జీవోలు

> **ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రభుత్వ కాలేజీలు 439, ఎయిడెడ్ 131 (వీటిని మూత వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ప్రయత్నం చేసింది.) వుండగా, ప్రైవేట్ కాలేజీలు మాత్రం 1550 పైగా ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వ కళాశాలల్లో గత 10-15 సంవత్సరాలుగా ఏ విధమైన నియామకాలు జరగలేదు. ఉన్న లెక్చరర్లను పిల్లల సంఖ్య సాకుతో ఇతర కళాశాలలకు పంపించివేసి కొన్ని కాలేజీలను శాశ్వతంగా మూసివేశారు.**

ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఆర్. కాంతారావు చైర్మన్‌గా విద్యారంగ నిపుణులతో 2021లో పాఠశాల విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ వేసింది. ఈ కమిషన్ సిఫారసుల మేరకు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో 2021-22, 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు ఫీజులు నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 53, 54 విడుదల చేసింది. గ్రామ పంచాయితీల్లో అయితే నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు రూ. 10 వేలు, పట్టణాల్లో రూ. 11 వేలు, నగరాల్లో రూ. 12 వేలు వసూలు చేయాలి. ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు గ్రామాల్లో రూ.12 వేలు, పట్టణాల్లో రూ. 15 వేలు, నగరాల్లో రూ. 18 వేల ఫీజు నిర్ణయించారు. అలాగే ఇంటర్మీడియట్ మ్యాథ్స్, సైన్స్ గ్రూపులకు గ్రామాల్లో రూ. 15 వేలు, పట్టణాల్లో రూ. 17.5 వేలు, నగరాల్లో రూ. 20 వేల వరకు వసూలు చేసుకోవాలి. ఫీజుల బోర్డులు, తల్లిదండ్రుల కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కాని ఆచరణలో ఒక్కటీ అమలు కావడంలేదు. కార్పొరేట్ విద్యాలయాలు పట్టణాల్లో నర్సరీ చదువుకే రూ. 6 నుండి రూ. 10 వేలు, ఒకటో తరగతికి రూ. 6,500 నుండి రూ. 11 వేలు, ఇంటర్మీడియట్ మ్యాథ్స్, సైన్స్ గ్రూపుల్లో డే స్కాలర్లకు రూ. 60 వేల నుండి రూ. లక్ష, హాస్టల్ విద్యార్థులకు రూ. లక్షన్నర నుండి రూ. రెండు లక్షలకు పైగా ఫీజులు వసూలు చేసుకుంటున్నారు. పుస్తకాలు, బట్టలు...ఇలా ఎన్ని రూపాల్లో వీలైతే అన్ని రూపాల్లో తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నాయి. ఆకర్షణీయమైన కోర్సుల కోచింగ్ పేరుతో ప్రతి సంవత్సరం భారీగా ఫీజులు పెంచుకుంటున్నాయి. ఫీజుల నియంత్రణ మీద మొదట్లో హడావుడి చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా నూతన విద్యావిధానాన్ని దేశంలో అందరికంటే ముందుగా అమలు చేసి కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని మరింతగా ప్రోత్సహించే విధానాలను అమలు చేస్తున్నది.

కార్పొరేట్ ప్రచార గారడీ

లేనిది ఉన్నట్లు, వున్నది లేనట్లు చేసేదానిని గారడి విద్య అంటాము. మార్కులు, ర్యాంకుల పేరుతో గారడీ ప్రచారం చేసి తమ సంస్థల్లో చేర్చుకోవడానికి నారాయణ, చైతన్య లాంటి కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తున్నాయి. మార్కులు, ర్యాంకులన్నీ వీరి కళాశాల గ్రౌండ్‌లో పండుతున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు. ప్రభుత్వం మార్కులు, ర్యాంకులను నిషేధించిన గ్రేడ్ల పేరుతో ప్రచారం కొనసాగుతూనే వుంది. ఈ ప్రచార మాయాజాలంలో తల్లిదండ్రులు బలైపోతున్నారు. కార్పొరేట్ సంస్థలలో చదివితే నీట్, జెఇఇ లలో ర్యాంకులు పొంది ఐఐటి, ఐఐఎం లాంటి ఉన్నత విద్యాలయాల్లో సీట్లు వస్తాయని, దేశంలో, విదేశాల్లో మంచి ఉద్యోగాలు వస్తాయనే భ్రమ మధ్యతరగతి ప్రజల్లో కల్పించడంలో ఈ విద్యాసంస్థలు జయప్రదం అయ్యాయి. కార్పొరేట్ విద్యాలయాలలో చదవకపోతే చదువు రాదని, పిల్లలకు భవిష్యత్ వుండదనే భయాన్ని తల్లిదండ్రుల్లో ఈ విద్యాసంస్థలు సృష్టించగలిగాయి. తమ ఆర్థికశక్తితో సంబంధం లేకుండా విద్యను కొనేందుకు దిగువ మధ్యతరగతి కుటుంబాలు పోటీలు పడి అప్పుల వలయంలో చిక్కుకుంటు న్నాయి. కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న వాస్తవ విషయాలను తల్లిదండ్రులు గుర్తించకుండా చేయగలుగుతున్నారు. 2022 సంవత్సరంలో సుమారు 17 లక్షల మంది విద్యార్థులు నీట్ ప్రవేశ పరీక్షలు రాయగా 9,93,069 విద్యార్థులు మాత్రమే సీటు పొందేందుకు అర్హత సంపా దించారు. అలాగే జెఇఇ సీటు కోసం 1,55,538 మంది పరీక్షలు రాయగా 40,712 మంది విద్యార్థులు మాత్రమే అర్హత సాధించారు. దేశంలో 70 లక్షల మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం ప్రైవేట్ కోచింగ్ తీసుకుంటున్నట్లు నేషనల్ శ్యాంపిల్ సర్వే అంచనా వేసింది.

ఇంటర్‌లో ప్రవేశ పరీక్షల ప్రత్యేక కోచింగ్‌ల పేరుతో పిల్లలపై మానసిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక ఒత్తిడి పెంచిన తర్వాత కూడా ఎందుకు అర్హత సాధించలేకపోతున్నారు? కార్పొరేట్ విద్యాలయాల్లో ఇంటర్‌లో చేరిన వారి సంఖ్య ఎంత? పాస్ అవుతున్న వారి సంఖ్య ఎంత? ఇంటర్ తర్వాత ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో రూ.లక్షలు కట్టి సీట్లు కొంటున్న స్థితి చూస్తూనే వున్నాము. ఈ సంవత్సరం బిటెక్ సిఎస్ఇ కోర్సులో చేరడానికి కనీసం రూ. నాలుగు లక్షల నుండి రూ. ఆరు లక్షల ఫీజు వసూలు చేస్తున్నారు. కాలేజి బ్రాండ్‌ను బట్టి ఈ ఫీజు మరింత ఎక్కువగా వుంటుంది. డొనేషన్, హాస్టల్ ఫీజుల పేరుతో మరిన్ని రూ. లక్షలు లాగేస్తున్నారు. నయా ఉదారవాద విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత సామాజిక శాస్త్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. ఇంటర్ చదువంటే ఎంపిసి, బైపిసి అనే పరిస్థితి ఏర్పడింది. ఇంజనీరింగ్ కాలేజీలలో కూడా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో కంప్యూటర్ సైన్స్‌ల డిమాండ్‌ను పెంచడంతో కోర్ సబ్జెక్టులు ముఖ్యంగా సివిల్ ఇంజనీరింగ్ లాంటి విభాగాలు మూతపడుతున్నాయి. మరోవైపు ఉద్యోగ నియామకాలు ప్రతి సంవత్సరం భారీగా తగ్గిపోతున్నాయి. 2020-21లో 13,86,721 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు చదివితే 3,73,363 మంది మాత్రమే ప్లేస్‌మెంట్ పొందారు. విద్య విజ్ఞానం కోసం అన్న స్థానంలో విద్య ఉపాధి కోసం అనే విధంగా కార్పొరేట్ సంస్థలు మార్చాయి. ఇంటర్ దశలో పెట్టుబడితే ఆ తర్వాత ఆదాయం ఇబ్బడి ముబ్బడిగా వచ్చేస్తున్నట్లు ఆశ కలిపిస్తున్నాయి.

> **లక్షల రూపాయలు కట్టలేని సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల పిల్లల భవిష్యత్ గురించి పాలకులు ఆలోచించడంలేదు. చదువుల కొనుగోలులో మధ్యలోనే ఆగిపోతున్న యువత ఏమౌతున్నదో వారికి పట్టడంలేదు. చిన్న వయసు నుండే తల్లిదండ్రులకు దూరంగా పొందే విద్య మార్కుల జ్ఞానాన్ని ఇస్తుందేమో గాని, సామా జిక జ్ఞానాన్ని ఇచ్చే అవకాశం తక్కువ. పిల్లల భవిష్యత్ వికాసాన్ని, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెడుతున్న కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అడ్డుకోవాలి. అందరికీ ప్రభుత్వ విద్య రాజకీయ ప్రధాన ఎజెండాగా మారాలి.**

కార్పొరేట్ విద్య దుష్ఫలితాలు

మార్కులు తప్ప వేరే ప్రపంచం తెలియని నిర్బంధ జైళ్లు కార్పొరేట్ విద్యాసంస్థలు. విద్యార్థుల స్థాయి, కుటుంబ నేపథ్యంతో సంబంధం లేకుండా బట్టీ పెట్టే విధానం అమలు చేస్తున్నారు. 14 నుండి 16 గంటల వరకు చదివించడం తమ గొప్ప అయినట్లు ఈ సంస్థలు చెప్పుకుంటున్నాయి. తమ సంస్థల పేరుప్రఖ్యాతుల కోసం అడ్డదారు లు తొక్కి పేపర్ లీకేజీలకు పాల్పడుతున్నారు. క్రీడలు, విజ్ఞాన చర్చలు, వినోదం లాంటివి విద్యార్థులకు అందుబాటులో వుండడంలేదు. దీనివల్ల వారు మానసికంగా కుంగిపోతున్నారు. కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణకు దూరమవుతున్న పిల్లలు కాలేజీలలో ప్రవర్తిస్తున్న తీరు, డ్రగ్స్ లాంటి వాటికి అలవాటు పడుతున్న ఘటనలు ఆందోళన పరుస్తున్నాయి. లక్షల రూపాయలు కట్టలేని సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల పిల్లల భవిష్యత్ గురించి పాలకులు ఆలోచించడంలేదు. చదువుల కొనుగోలులో మధ్యలోనే ఆగిపోతున్న యువత ఏమౌతున్నదో వారికి పట్టడంలేదు. చిన్న వయసు నుండే తల్లిదండ్రులకు దూరంగా పొందే విద్య మార్కుల జ్ఞానాన్ని ఇస్తుందేమో గాని, సామాజిక జ్ఞానాన్ని ఇచ్చే అవకాశం తక్కువ. పిల్లల భవిష్యత్ వికాసాన్ని, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెడుతున్న కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అడ్డుకోవాలి. అందరికీ ప్రభుత్వ విద్య రాజకీయ ప్రధాన ఎజెండాగా మారాలి.

- వి.రాంభూపాల్,

విరాజిల్లుతున్న విద్యారంగం

దోపిడీ అదే స్థాయిలో పెరిగింది.

జిల్లాలో అటు ప్రభుత్వ, ఇటు ప్రయివేట్ రంగంలో పాఠశాలల సంఖ్య క్రమేణా పెరుగుతున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పదో తరగతి వరకు చదువుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. పూర్తిస్థాయిలో ప్రాథమిక విద్య అందుబాటులోకి వచ్చింది. మరోవైపు ప్రయివేట్ పాఠశాలలు కూడా ఉండడంతో, తల్లిదండ్రులు తమకు నచ్చిన పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. జిల్లాలో మొత్తం 3,046 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 2018 ప్రాథమిక పాఠశాలలు, 428 ప్రాథమికోన్నత పాఠశాలలు, 600 వరకు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 2,650 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 1937, ప్రాథమికోన్నత పాఠశాలలు 297, ఉన్నత పాఠశాలలు 416 ఉన్నాయి. ప్రయివేట్ రంగంలో 81 ప్రాథమిక పాఠశాలలు, 131 ప్రాథమికోన్నత పాఠశాలలు, 184 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటితోపాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం 27 ప్రత్యేక పాఠశాలలు ఉన్నాయి.

గ్రామీణులకు చేరువలో కళాశాల విద్య

గ్రామీణ ప్రాంతంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాల విద్య కూడా చేరువలో ఉంది. జిల్లాలో మొత్తం 162 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. 78 జూనియర్ కళాశాలలు, 84 అన్ ఎయిడెడ్ ఉన్నాయి.

అందుబాటులోకి ప్రొఫెషనల్ కోర్సులు

జిల్లాలో ప్రాథమిక విద్య నుంచి పిజి వరకు కళాశాలలతో పాటు ప్రొఫెషనల్ కోర్సులూ అందుబాటులోకి వచ్చాయి. జిల్లాలో బిఇడి, డైట్, పాలిటెక్నిక్ వంటి 57 స్పెషల్ ఎడ్యుకేషన్ సంస్థలు ఉన్నాయి. వీటి ద్వారా వేలాది మంది శిక్షణ తీసుకుని ప్రభుత్వ, ప్రయివేట్ రంగంలో ఉపాధి పొందుతున్నారు.

నైరలో వ్యవసాయ విశ్వవిద్యాలయం

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక వ్యవసాయ విశ్వ విద్యాలయం శ్రీకాకుళం మండలం నైరలో 1989 ఆగస్టు ఏడో తేదీన ఏర్పాటు చేశారు. ఇంటర్ తర్వాత అధిక శాతం మంది విద్యార్థులు వ్యవసాయ కోర్సులపై మక్కువ చూపడంతో విశ్వవిద్యాలయం ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యవసాయ కోర్సు అభ్యసించేందుకు

మొదటి పేజీ తరువాయి

సుదూర ప్రాంతంలోని బాపట్లకు వెళ్లాల్సి రావడంతో, విద్యార్థులు తీవ్ర వ్యయ ప్రయాసలకు లోనవడంతో అప్పట్లో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

వ్యవసాయ కోర్సుల్లో డిగ్రీ, పిజి విద్యార్థులను తయారు చేయడంతో పాటు వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన కేంద్రంగా, తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తోంది. ఎపిఇఎపి సెట్‌లో అగ్రికల్చర్ విభాగంలో ఉత్తమ ర్యాంకు సాధిస్తే వ్యవసాయ విద్యాభిలాషులు ఇక్కడే ఉండి చదువుకునే అవకాశం లభిస్తోంది.

జిల్లాకే తలమానికంగా రిమ్స్ వైద్య కళాశాల

రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) జిల్లాకే తలమానికంగా నిలిచింది. 2008లో వంద సీట్లతో ప్రారంభమైన రిమ్స్, ప్రస్తుతం 150 సీట్లకు చేరింది. కళాశాలలో ఎంబిబిఎస్, ఎమ్‌డి, ఎంఎస్ కోర్సులు అందిస్తోంది. నీట్‌లో మంచి ర్యాంకు దక్కించుకున్న వారు జిల్లాలోనే చదువుకునే అవకాశం లభిస్తోంది.

పెరిగిన ప్రయివేట్ భాగస్వామ్యం

జిల్లాలో ప్రభుత్వరంగంతో పాటు ప్రయివేట్ విద్యాసంస్థలూ విద్యారంగం అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తున్నాయి. పది, ఇంటర్ ఫలితాల్లో ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు సాధించిన ఉత్తీర్ణత ఫలితంగా రాష్ట్రంలో ఒక్కోసారి జిల్లా అత్యుత్తమ స్థానాలను సొంతం చేసుకుంటున్నాయి. కొన్ని ప్రయివేట్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. ప్రయివేట్ విద్యాసంస్థలు తమకు ఉన్న సౌకర్యాలతోనే మంచి ఫలితాలను సాధించడంతో పాటు నిరుద్యోగులైన ఉపాధ్యాయులకు కార్పొరేట్ సంస్థలతో పోలిస్తే అత్యధిక శాతం మందికి ఉపాధి కల్పిస్తున్నాయి.

పెరిగిన కార్పొరేట్ దోపిడీ

జిల్లాలో కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల దోపిడీ అంతకంతకూ పెరుగుతోంది. జిల్లాలో తామే అత్యుత్తమ ర్యాంకులు సాధించామని పేరు చెప్తూ ఏటా ఫీజులను పెంచుతున్నాయి. పుస్తకాలు, యూనిఫారాలు తమ వద్దే కొనుగోలు చేయాలని షరతులు పెడుతున్నాయి. విద్యను వ్యాపారంగా మార్చాయి.

విద్యలో 'సూర్యతేజ'స్సు

హెచ్‌ఇసిలో స్టేట్ టాపర్ లక్ష్మీప్రియ

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో సూర్యతేజ జూనియర్, డిగ్రీ కళాశాలలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు విద్య తేజస్సు కలిగి నీట్, జఇఇ, ఇఎపిసిఇటిలో 33 మంది విద్యార్థులు అర్హత సాధించారు. సొంత భవనంలో డిజిటల్ తరగతి గదులతో పాటు అన్ని తరగతి గదుల్లో అధునాతనమైన సౌకర్యాలు నడుమ విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందిస్తున్నారు. జూనియర్ ప్రథమ సంవత్సరంలో 93 శాతం, ద్వితీయ సంవత్సరం 94 శాతం, డిగ్రీ కళాశాలలో 80 శాతం ఉత్తీర్ణత సాధించి జంట పట్టణాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 93 శాతం

ప్రథమ సంవత్సరంలో 346 విద్యార్థులకు గాను 321 మంది ఉత్తీర్ణత సాధించారు. హెచ్‌ఇసిలో 484 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్‌గా నిలిచింది. బొమ్మాళి వాసవి 465, కొత్త లత 464, వూన రోషిణి 464 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ టాపర్స్‌గా 55 మంది 400కు పైబడి మార్కులు సాధించారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 94 శాతం

ద్వితీయ సంవత్సరంలో 262 మంది విద్యార్థులకు గాను 246 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. బత్తిన పల్లవి 986, రాయల సాత్విక 985, రాపాక ప్రసన్న 982, బమ్మిడి దేవికి 981 మార్కులు సాధించి జిల్లా టాపర్స్‌గా నిలిచారు. తామడ ఇందు 980, దట్టి ఐశ్వర్య 977, పొట్నూరు జాహ్నవి 977, లింగం పావని 976, పోలాకి శృతి 974, గేదెల రాగిణి 970 మార్కులు సాధించి మున్సిపాలిటీ టాపర్స్‌గా నిలిచారు. 900 మార్కులు పైబడి 45 మంది మార్కులు సాధించి విజయ ఢంకా మోగించారు.

డిగ్రీలో 80 శాతం ఉత్తీర్ణత

డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సరంలో 189 మంది విద్యార్థులకు గాను 151, ద్వితీయ సంవత్సరంలో 143 మంది విద్యార్థులకు గాను 113, తృతీయ సంవత్సరంలో 188 మంది విద్యార్థులకు గాను 147 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాలవలస జయలక్ష్మి 9.60, డొక్కరి రాజేశ్వరి 9.53, శివాని పండా 9.53 పాయింట్లు సాధించి యూనివర్సిటీ జిల్లా టాపర్స్‌గా నిలిచారు. దుమ్ము నవీన 9.30, పొందర పద్మావతి బెహరా 9.29, హేమ సాయి 9.24, సప్పటి దేవిశ్రీ 9.20, నెయ్యిల అనిత 9.18, వై.వనిత 9.18, పైల భార్గవి 9.15, బి.మోహిని 9.10, అంధవరపు హరిని 9.08, జి.గౌతమి 9.06, ఉదయశ్రీ 9.06 పాయింట్లు సాధించి పట్టణ టాపర్స్‌గా నిలిచారు. 8 పాయింట్ల నుంచి 9 పాయింట్ల మధ్యలో 63 మంది విద్యార్థులు మార్కులు సాధించి సూర్యతేజ కళాశాల విజయ ఢంకా మోగించారు. విద్యార్థుల తల్లిదండ్రుల తరచుగా సమావేశాలు నిర్వహణ ఆడ పిల్లలపైన ప్రత్యేక పర్యవేక్షణలో సూర్యతేజకు లేదు పరిపాటి.

సూర్యతేజ స్కూల్
(ఇన్‌సెట్‌లో ప్రిన్సిపాల్ పద్మజ)

ప్రత్యేకతలు

- శాశ్వతమైన సొంత భవనం
- అన్ని సబ్జెక్టులకు నిపుణులు, అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది
- అధునాతనమైన పరికరాలతో విశాలమైన సైన్స్, కంప్యూటర్ లేబొరేటరీలు
- తరగతులకు రెగ్యులర్ అకడమిక్స్ పాటు ఐఐటి, నీట్ కోర్సులపై ప్రత్యేక శిక్షణ
- డిజిటల్ కంటెంట్ ద్వారా విద్యాబోధన
- సమీపంలోని గ్రామాలు, పట్టణాల నుంచి కళాశాలకు బస్సు సౌకర్యం
- విధేయత, విశ్వసనీయత, నిబద్ధత, అంకితభావంతో పనిచేసే కళాశాల మేనేజిమెంట్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఉన్నారు.
- సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు 97052 95298, 94945 54338

స్మార్ట్ స్కూల్

విద్యలో 'స్మార్ట్'

- **అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో డిజిటల్ బోధన**
- **శత శాతం ఉత్తీర్ణత**

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఎసి పాఠశాల అనగానే ముందుగా గుర్తొచ్చేది స్మార్ట్ స్కూల్. పాఠశాలే కాదు విద్య బోధించడంలో స్మార్ట్‌గా నిలిచింది. పాఠశాలలో డిజిటల్ తరగతి గదులతో పాటు అన్ని తరగతి గదుల్లోనూ ఎసి, అధునాతనమైన భవనాలు నడుమ విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందిస్తున్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించి జంట పట్టణాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా, 7 మంది 550 మార్కులు సాధించారు. 10 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించారు. శత శాతం ఉత్తీర్ణత సాధించి విజయ ఢంకా మోగించారు. పాఠశాలకు చెందిన బి.శ్రీహర్ష 587 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. ఎస్.సింధుజా 580, జె.సుశాంత్ 571 మార్కులు సాధించారు. విద్యార్థులకు రాష్ట్ర, సిబిఎస్ఇ బోధిస్తూ ఉత్తమమైన విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ ఛాలెంజ్‌గా నిలిచారు. పాఠశాలకు అడ్మిషన్ ప్రారంభమయ్యాయని పాఠశాల చైర్మన్ ఎవికె శాస్త్రి, పాఠశాల కరస్పాండెంట్, అకడమిక్ డైరెక్టర్ లాభాల రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.వి.శేషుకుమార్ తెలిపారు.

స్కూల్ ప్రత్యేకతలు

- ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు జాతీయ కాంపిటీటివ్ పరీక్షలైన ట్రిపుల్ ఐటి, నీట్, నేషనల్ ఒలింపియాడ్‌పై ప్రత్యేక శిక్షణ, అవగాహన కలిగి ఉండేలా తర్ఫీదు.
- రిలయన్స్ జియో వారి ఎంబైబ్ డిజిటల్ ప్రోగ్రాం, వర్చ్యువల్ లాబ్ విద్యార్థుల స్మార్ట్ హ్యాండ్ రైటింగ్, లైఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కోసం టీచర్లకు ఓరియెంటేషన్ మానవతా విలువలు పెంపొందించుటకు స్కూల్ సినిమా బెంగుళూరు వారితో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు
- వారాంతపు పరీక్షలు నిర్వహించి తల్లిదండ్రులకు నివేదిక పంపే ఏర్పాటు
- విద్యార్థుల సందేహాల నివృత్తి కోసం అదనపు సమయం కేటాయించడం
- గేమ్స్, క్విజ్, యోగా, డాన్స్ క్లాస్‌లు నిర్వహణ, ఐక్యూ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేక శిక్షణ

'రవీంద్ర భారతి'లో శాస్త్రీయ విద్య

ప్రజాశక్తి- టెక్కలి

తమ పాఠశాలలో చేరే విద్యార్థులకు చదువుతో పాటు ఉన్నతమైన ఆశయాలతో కూడిన విద్యను అందిస్తున్నామని, విద్యార్థులు శాస్త్రీయంగా ఎదగాలనే ఉద్దేశంతో విద్యాబోధన ఉంటుందని రవీంద్ర భారతి పాఠశాల డీన్ నాగరాజు, ప్రిన్సిపాల్ ఎం.పద్మజలు అన్నారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచి ఒక ప్రణాళికపరంగా పాఠ్యాంశాలు బోధన ఉంటుందన్నారు. సంస్థ సూచనల మేరకు విద్యాబోధన చేయడంతో పాటు ఇక్కడ ప్రాంతీయ పరిస్థితులను బట్టి విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలిపారు. తమ విద్యాసంస్థలో చదివే విద్యార్థులు శాస్త్రీయ విద్యాబోధనతోపాటు సైన్స్‌పే.ర్, సైన్స్ ఎక్స్‌పో వంటి ప్రదర్శనల్లో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. నాసా ఎంపిక పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణ మన్నారు. చదువుతో పాటు విద్యార్థిలోని నైపుణ్యాలను వెలికితీసి సమాజానికి వినియోగపడే విద్యార్థులుగా తయారు చేస్తామన్నారు. రవీంద్ర భారతి పాఠశాలలో చదివే విద్యార్థులు పదో తరగతి పూర్తయిన తరువాత తన ఆలోచనలతో తాను ముందంజలో ఉండేందుకు శ్రమిస్తారని తెలిపారు. ఎవ్వరి ఆలోచనలపై ఆధారపకుండా తన భవిష్యత్‌ని తాను తీర్చిదిద్దుకునే విధంగా తయారు చేస్తామన్నారు. ఏటా పదో తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు ముందంజలో ఉంటున్నారని అన్నారు. ఫలితాలు ప్రకటనలో టెక్కలి పట్టణానికి తామే ప్రథమస్థానం వహించడం గర్వకారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సగటు విద్యార్థికి అందించే రాయితీలు కల్పిస్తున్నామని చెప్పారు. ఫీజుల్లో రాయితీలూ అందిస్తున్నామని తెలిపారు.

నాసాకు ఎంపికైన విద్యార్థినితో కళాశాల ప్రిన్సిపాల్ పద్మజ (ఫైల్)

'సాయి వినీత్'లో గుణాత్మక విద్యాబోధన

సాయి వినీత్ విద్యాసంస్థ

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని గోవిందపురం ఉద్దానం సిగలో విలువలతో కూడిన విలువైన విద్యా సంస్థగా సాయి వినీత్ పేరు మారుమ్రోగుతుంది. ఈ ప్రాంతంలో పదో తరగతి తరువాత ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, దీనివల్ల బాల్య వివాహాలు జరిగి ఆడపిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని గ్రహించిన వైద్యులు చాపర లీల, కోదండరావు దంపతులు 2006లో కొత్తకోట అప్పన్న ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన సాయి వినీత్ విద్యా సంస్థలను ప్రారంభించారు. ముందుగా జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి బాలికల విద్యపై దృష్టి కేంద్రీకరించారు. ఉద్దాన ప్రాంతంలో ప్రతి గ్రామానికీ వెళ్లి బాలికల విద్యపై అవగాహన కల్పించారు. అనతికాలంలోనే వారు అనుకున్న విధంగా సామాజికంగా కుటుంబ దృక్పథాల్లో మార్పు వచ్చి పెద్ద సంఖ్యలో ఆడపిల్లలు ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకోవడం శుభపరిణామంగా కనిపించింది. వైద్య పరంగా ఎంతో సేవ చేస్తున్న తమకు విద్యాపరంగా కూడా సేవ చేయడానికి అవకాశం వచ్చిందని వైద్య దంపతులు భావించారు. తాము నివాసం ఉంటున్న ఊరుతో పాటు ఉద్దాన ప్రాంత అభివృద్ధికి విద్య చక్కటి మార్గంగా భావించారు. ఇందుకోసం పూర్తిస్థాయిలో విద్యను అందుబాటులోకి తీసుకొచ్చారు.

శ్రీచాపర మాధవరావు ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో పాఠశాల విద్య, డిగ్రీ, డైట్ కళాశాల ఏర్పాటు చేశారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఐదెకరాల సువిశాల ప్రాంగణంలో సువిశీలమైన తరగతి గదులతో జిల్లాలోనే వాతావరణ కాలుష్యం లేని ఏకైక విద్యా సంస్థగా నిలిచింది. నిబద్ధత కలిగిన అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయ బృందం అందిస్తున్న నాణ్యమైన గుణాత్మక విద్యకు పెట్టింది పేరుగా సాయి వినీత్ విద్యా సంస్థలు ఉద్దాన ప్రాంత ప్రజల మన్ననలను పొందుతుంది. ఉద్దాన తీర, పల్లపు ప్రాంతాల ప్రజల ఆదరణతో విద్యాసంస్థ మరింత ఉత్తేజంతో ముందుకు దూసుకుపోతుంది. అధునాతన పరికరాలతో కూడిన కంప్యూటర్, ల్యాబ్సైన్స్, ల్యాబ్ డిజిటల్ క్లాస్ రూమ్‌లు, లైబ్రరీ, ఆటాపాటలకు అనువైన ఆట స్థలం, రోజూ యోగా, వ్యాయాయం సిసి కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంది. నాలుగో తరగతి నుంచి డిగ్రీ వరకు బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ సదుపాయం నిరంతర వైద్య సదుపాయం ఈ పాఠశాల ప్రత్యేకతలు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎంసెట్ జెఇఇ మెయిన్స్, ఐఐటి, నీట్ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. డిగ్రీ విద్యార్థులకు నైపుణ్యా భివృద్ధి శిక్షణతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సులు, నవోదయ విద్యా ర్థులకు ప్రత్యేక తరగ తులను నిర్వహిస్తున్నారు.

యోగా చేస్తున్న విద్యార్థులు

ఉత్తమ బోధనకు చిరునామా 'వివేకానంద'

వివేకానంద పాఠశాల

ప్రజాశక్తి- సోంపేట

40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో పాటు క్రమశిక్షణతో కూడిన ఆధ్యాపకుల బోధన, నిరుపేదలకు సైతం ఉత్తమ విద్య అందించాలని లక్ష్యంతో ఉన్న నిర్వాహకుల ఆధ్వర్యాన నడుస్తున్న పట్టణంలోని వివేకానంద విద్య కేంద్ర శిశుమందిర్ పాఠశాల ఉత్తమ బోధనలకు చిరునామాగా పేరుగాంచింది. సోంపేటలో అత్యున్నత ప్రమాణాలు, జాతీయ సాంప్రదాయాలు మిళితమై పాటిస్తున్న విద్యాలయంగా మండలంలో పేరు పొందింది. ప్రతి విద్యార్థిలోని సృజనాత్మకతను వెలికితీసి భావిభారత విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిర్వాహకులు కృషి చేస్తున్నారు. సువిశాలమైన భవనాలు, నిష్ణాతులైన ఆధ్యాపక బృందం, కాలుష్య రహిత వాతావరణంతో పాటు దూరప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం సైతం కల్పిస్తున్నారు. ఏటా పదో తరగతి ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణతతో పాటు మండల, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్న సంస్థగా గుర్తింపు పొందింది. కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా పోటీ పరీక్షలు, వివిధ క్రీడల్లో సైతం విద్యార్థులకు తోడ్పాటు అందిస్తున్నారు. 2023-24 విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో అత్యధికంగా 582 మార్కులు సాధించి తన విశిష్టతను చాటుకున్నారు. ఈ ఏడాది సైతం తమ విద్యా బోధన కొనసాగిస్తున్నామని, ఈ ప్రయాణంలో తమ సహకారం అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులను నిర్వాహకులు కోరుతున్నారు.

గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ విద్య

ప్రజాశక్తి- టెక్కలి

సమాజంలో సామాన్య, మధ్య తరగతి కుటుంబీకులకు కార్పొరేట్ విద్యను అందించాలనేది ఓక్లాండ్ ఆంతర్జాతీయ పాఠశాల ఏర్పాటు లక్ష్యమని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లా మధులత అన్నారు. టెక్కలి ప్రాంతంలో మట్టిలోని మాణిక్యాలు వంటి విద్యార్థులు ఉన్నారని అన్నారు. సగటు మానవునికి విద్యని అందించాలనే ఉద్దేశంతో ఓక్లాండ్ అంతర్జాతీయ పాఠశాల నెలకొల్పామని తెలిపారు. లక్షలాది రూపాయలు వెచ్చించి కార్పొరేట్ విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులను గుర్తించి అటువంటి వారిని తమ పాఠశాలలో చేర్పించి వారు కోరుకునే కార్పొరేట్ విద్యని అందివ్వడమే తమ లక్ష్యమన్నారు. ఇక్కడ చేరిన విద్యార్థికి అన్ని రంగాల్లో నైపుణ్యంతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు. విద్యార్థి మానసిక, శారీరక పరిస్థితిని అవగాహన చేసుకుని అందుకు అనుగుణంగా వారు ఏ రంగంలో నిష్ణాతులుగా తయారవుతారో? అన్నది పరిశీలించి అందులో శిక్షణ ఇస్తామన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న తరగతులు కూడా విద్యార్థులకు అనుగుణంగా మార్చుతున్నామని అన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి పదో తరగతి తరగతులు ప్రారంభించనున్నామని తెలిపారు. శాస్త్రసాంకేతిక విద్యారంగంలో తమ పాఠశాల విద్యార్థులు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు అనుగుణంగా సిలబస్ విద్యాశాఖ అనుమతి ఇచ్చిందని అన్నారు. విద్యని వ్యాపారంగా కాకుండా సమాజానికి మంచి పౌరునిని అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పాఠశాల ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విజయాలు సాధిస్తున్నామని తెలిపారు.

సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న యాజమాన్యం (ఫైల్)

'శ్రీసత్యసాయి విద్యావిహార్'లో నాణ్యమైన విద్య

ప్రజాశక్తి– పలాస

మండలంలోని రామకృష్ణాపురం శ్రీసత్యసాయి విద్యావిహార్ ప్రశాంతి నిలయం పాఠశాల. పాఠశాలలో నిత్యం చదువు, ఆధ్యాత్మికం, యోగా, మెడిటేషన్, డాన్స్, కరాటే, స్కేటింగ్ క్రీడలతో పాటు విలువలతో కూడిన విద్యను అందిస్తుంది. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి విజయ ఢంకా మోగించారు. గతేడాది కన్నా ఈ ఏడాది అధిక మార్కులు సాధించచమే కాకుండా, 550 మార్కులు పైబడి 37 మంది సాధించి సత్యసాయి విద్యావిహార్ సత్తా చూపించారు. పాఠశాలలో 57 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పొట్నూరు సాహిత్ 592 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. డి.నితీష్ కుమార్ 588, ఎ.హర్షిత్ 587 మార్కులు సాధించారు. 550 మార్కులు పైబడి 37 మంది సాధించి తమ సత్తా చూపారు.

మండలంలోని రామకృష్ణాపురంలో శ్రీసత్య సాయి విద్యా విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను 2015లో నెలకొల్పారు. విద్యార్థు లకు బాహ్య విద్యతో పాటు బ్రహ్మ విద్య, పదార్థ విద్య, పరమార్థ విద్య, లౌకిక విద్యతో పాటు మానవతా విలువలతో కూడిన నైతిక, ధార్మిక దృక్పథాన్ని అందించి, సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన, పరిపూర్ణ మానవులుగా తీర్చి దిద్దాలనే ప్రధాన ఆశయంతో శ్రీసత్య సాయి విద్యా విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను స్థాపించామని పాఠశాల కరస్పాండెంట్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతి చౌదిరి తెలిపారు.

సత్యసాయి విద్యా విహార్

ప్రత్యేకతలు

- శాశ్వతమైన రెండు అంతస్తుల సొంత పాఠశాల భవనంతో పాటు, మూడు ఎకరాల్లో ఆట స్థలం, బాలబాలికలకు వేర్వేరు ప్రత్యేక నివాస వసతి సదుపాయం
- అన్ని సబ్జెక్టులకు నిపుణులు, అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది
- అధునాతనమైన పరికరాలతో విశాలమైన సైన్స్, మేథ్స్ కంప్యూటర్ లేబరేటరీలు
- ఉన్నత తరగతులకు రెగ్యులర్ అకడమిక్స్ పాటు ట్రిపుల్ ఐటి, నీట్, అబాకస్ ఫౌండేషన్ కోర్సులపై ప్రత్యేక శిక్షణ
- డిజిటల్ కంటెంట్ ద్వారా విద్యా బోధన
- ప్రీ ప్రైమరీ తరగతుల కోసం లీడ్ పబ్లికేషన్స్ సీరీస్ నుంచి ఫొనెటిక్ శబ్దాలతో డిజిటల్ కంటెంట్ విద్యా బోధన
- భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి బాలవికాస్ తరగతులను నిర్వహించడం, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు నిర్దేశించిన సత్యసాయి విద్యావాహిని కోర్సును అనుసరించడం
- కళలు, చదరంగం, క్విజ్ పోటీలు, వ్యక్తృత్వం, వ్యాసరచన వంటి సృజనాత్మక సామర్థ్యాలను వెలికి తీసి, ఆయా రంగాల్లో వారికి తర్ఫీదు ఇవ్వడం.
- సమీపంలోని గ్రామాలు, పట్టణాల నుంచి పాఠశాలకు బస్సు సౌకర్యం, రెసిడెన్షియల్, సెమీ రెసిడెన్షియల్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.
- ఆవు పాలు, పెరుగుతో పాటు పోషక సమతుల్య ఆహారం అందించడం, స్వచ్ఛమైన మినరల్ డ్రింకింగ్ వాటర్ సౌకర్యం
- సంబంధిత పరికరాలతో క్రికెట్, వాలీబాల్, యోగా, కరాటి మెడిటేషన్ వంటి అన్ని క్రీడలు, ఆధ్యాత్మిక కార్యకలాపాలను ప్రోత్సహించడం.
- విధేయత, విశ్వసనీయత, నిబద్ధత, అంకితభావంతో పనిచేసే స్కూల్ మేనేజిమెంట్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఉన్నారు.
- సంప్రదించు ఫోన్ నంబర్లు 6300015439, 9390350869



విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా విశాఖ స్కూల్

స్కూల్‌లో నిర్వహిస్తున్న సైన్స్ ఎగ్జిబిషన్ (ఫైల్)

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అధునాతన సౌకర్యాలు, నిష్ణాతులైన అర్హత అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులు, విలువలతో కూడిన విద్య, శతశాతం ఫలితాలతో అనుభవంలో అగ్రగామిగా నిలిచిన ఆ విద్యా సంస్థ విశాఖ స్కూల్. నర్సరీ నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, ఐఎస్ఒ సర్టిఫైడ్ ఆమోదం పొందింది. నగరం నడిబొడ్డున బ్యాంకర్స్ కాలనీలోని మరిన్ని కొత్త హంగులతో నాణ్యమైన విద్య అందించి విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దేందుకు సిద్ధమయ్యారు. విద్యా రంగంలో 40 ఏళ్ల అనుభవం ఉన్న మధు మాస్టారు ఇప్పుడు విశాఖ స్కూల్కు పూర్వ వైభవం తీసుకోచ్చేందుకు మరింత శ్రద్ధ వహించనున్నారు. బోధనలో, నాణ్యతలో ప్రథమ స్థానంలో నిలిచింది. విలువలకు ప్రాధాన్యత, ప్రతిష్టమైన ప్రణాళికతో నిర్ధిష్టమైన ఆలోచనతో, నూతన విద్యా విధానానికి అనుగుణంగా ఉపాధ్యాయ బృందంతో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు, బోధనకు సరికొత్త నిర్వచనం అందించేందుకు రేపటి దిశగా ముందడుగు వేస్తున్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో పిల్లల అత్యుత్తమ కెరియర్‌కు బాటలు వేయనున్నారు. విశాలమైన ప్రాంగణం, క్రమశిక్షణతో కూడిన విద్యాబోధనలో మూడు దశాబ్దాలుగా తిరిగి లేని ప్రస్థానం దీనికి నిదర్శనం. పాఠశాలలో చదివిన వారిలో అత్యధిక మంది సైంటిస్టులు, ఇంజినీర్లు, వైద్యులుగా వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఫలితాలు సాధించడం వెనుక విశాఖ స్కూల్ యాజ మాన్యం పట్టుదల, కృషి ఎంతో ఉంది. సాధారణ పిల్లలను అసాధారణ విద్యా వంతులుగా తీర్చిదిద్దడం ప్రత్యేకతగా నిలిచింది.

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించుట విశాఖ స్కూల్‌కు వెన్నతో పెట్టిన విద్య. దీనికి నిదర్శనం ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధిస్తూ 90 శాతం విద్యార్థులు, 500 పైబడి మార్కులు, అన్ని సబ్జెక్టుల్లో 100కి 100 మార్కులు సాధించిన ఘనత. 2024 సిల్వర్ జూబ్లీ వేడుకలు సందర్భంగా నైపుణ్యత గల విద్యార్థులందరికీ జిల్లా విద్యాశాఖాధికారి వెంకటరమణ, అంబేద్కర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ తులసీరావు, ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు, బలివాడ మల్లేశ్వరరావు, ఐతం కాలేజ్ ప్రొఫెసర్ విష్ణుమూర్తి మొదలగు ప్రముఖుల చేతుల మీదగా అందించడమైంది. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ప్రతిఏటా నగదు పురస్కారం, మెరిట్ స్కాలర్ షిప్, ఫీజుల్లో ప్రత్యేక రాయితీలు ఇవ్వనున్నట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ కె మధుసూధన్ తెలిపారు. సాంకేతికత పురోగమన, లీడ్తో అనుసంధానం, పిక్-ఎ, బుక్ క్లబ్ శ్రీలంకతో అనుసంధానం, ఐఐటి, నీట్ ఫౌండేషన్ తరగతులు, హైదరాబాద్‌కు చెందిన బ్రెయిన్ మ్యాపింగ్ అకాడమీ నిర్వహణలో తరగతుల బోధన చేపట్టనున్నారు. కాకినాడ (ఐఇసిఇ) సహకారంతో కమ్యూనికేషన్ అండ్ స్కిల్స్ తరగతులు నిర్వహించనున్నారు.

విశాఖ స్కూల్ భవనం

స్కూల్ ప్రత్యేకతలు

- తరగతికి 20 మంది విద్యార్థులకే పరిమితం
- డిజిటల్ క్లాస్ రూమ్స్ స్కూల్ ప్రధాన ప్రత్యేకతగా నిలిచింది
- విద్యార్థులకు ప్రాక్టికల్ విజ్ఞానం కోసం సైన్స్ ల్యాబ్
- విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు లైబ్రరీ సౌకర్యం
- విద్యార్థులను భాగస్వామ్యం చేసేలా క్విజ్ కాంపిటేషన్, టాలెంట్ ఎగ్జామ్స్, సైన్స్ ఎగ్జిబిషన్స్, స్టూడెంట్ కౌన్సెలింగ్ ప్రోగ్రాం తదితర కరికులం ఆక్టివిటీస్ నిర్వహిస్తున్నారు
- పిల్లలకు ఆరోగ్యంతో పాటు ఉల్లాసం, యోగా, డాన్స్, సంగీతం, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నిర్వహిస్తున్నారు.
- విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేలా తర్ఫీదిస్తున్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

విద్యార్థుల భవిష్యత్‌కు భరోసానిచ్చేలా పటిష్టమైన ప్రణాళిక అమలు చేస్తున్నాం. 40 ఏళ్ల అనుభవంతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. అందరికీ అందు బాటులో ఫీజులు, సాధారణ విద్యార్థులను సైతం ప్రతిభవంతులుగా చేసేలా తరగతులు నిర్వహిస్తున్నాం. 2024 - 25 విద్యా సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

- డాక్టర్ కమ్మినాన మధుసూదన్, చైర్మన్, విశాఖ స్కూల్

'న్యూసెంట్రల్ స్కూల్'లో ఉత్తమ ఫలితాలు

న్యూ సెంట్రల్ స్కూల్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని పిఎన్‌కాలనీలో గల న్యూసెంట్రల్ స్కూల్‌లో ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకులు పి.జగన్మోహనరావు, ప్రిన్సిపాల్ బలివాడ మల్లేశ్వరరావు, మేనేజింగ్ డైరెక్టర్ రమాకుమారి, డైరెక్టర్లు శ్రీకాంత్, శ్రీదేవి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు దశాబ్ధాలుగా ఉత్తమ విద్యను అందించడంతో పాటు క్రమశిక్షణ గల విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది హేమచరణ్ అత్యధికంగా 593 మార్కులు సాధించినట్టు తెలిపారు. మంచి మార్కులు సాధించిన వారిలో సాత్విక, అనన్య, రుచిత, సాత్విక్, నంద కిశోర్, ప్రేమ్, సూర్య చంద్రలను అభినందించారు. 500 మార్కులు పైబడిన విద్యార్థులు 52 మందిని అభినందించారు. 550 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కో-ఆర్డినేటర్లు వై.వి. ఎస్.ఎన్.మూర్తి, సరోజిని పాల్గొన్నారు.

ప్రత్యేకతలు...

- కంప్యూటర్ ఎడ్యుకేషన్
- అబాకస్
- జనరల్ నాలెడ్జ్
- మ్యూజికల్ అండ్ డాన్స్ అండ్ కారాటే క్లాసెస్
- ఫిజికల్ కమ్ హెల్త్ ఎడ్యుకేషన్
- కాంపిటేటివ్ ఒరియంటేషన్ క్లాసెస్
- స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్
- స్కిల్ బెస్ట్ ఎడ్యుకేషన్
- బాలబాలికలకు వేరువేరు హాస్టల్ వసతి
- దూరప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం
- మేనేజింగ్ డైరెక్టర్ రమాదేవి పర్యవేక్షణలో విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ అలాగే ఇక్కడి టీచర్స్ డైరీ ఎంతో ప్రత్యేకం
- ఉపాధ్యాయులు ఆ రోజు ఏం బోధిస్తున్నారన్నది ప్రస్తావిస్తూ అందుకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ అర్థమెటిక్ ఛీఫ్ కన్సల్టెంట్‌కు ఈ డైరీని అందిస్తారు

శ్రీఆకాశ కెరియర్స్ అద్భుత విజయాలు

శ్రీకాకుళం: ప్రఖ్యాత టైం ఇన్స్టిట్యూట్ ఆర్‌సి రెడ్డి ఐఎఎస్ స్టడీసర్కిల్ వంటి సంస్థల్లో పనిచేయటమే కాకుండా శ్రీకాకుళంలో గత 24 సంవత్సరాలుగా టైం ఇన్స్టిట్యూట్ చలం అకాడమీ ఎస్వీఎస్ డిగ్రీ కళాశాల నిర్వాహకునిగాను, జిల్లాలో టైం వెంకట్‌గా సుపరిచితులైన చింతగుంటి. వెంకట్ ఆధ్వర్యంలో గత సంవత్సరం నుంచి నడపబడుతున్న సంస్థ 'శ్రీఆకాశా కెరియర్స్'. గత 24 సంవత్సరాలుగా కొన్ని వేల మంది విద్యార్థులను ఉద్యోగులుగా తయారు చేసిన అనుభవంతో స్థాపించిన శ్రీఆకాశ కెరియర్స్ మొదటి సంవత్సరంలోనే అద్భుతమైన విజయాలను సాధిస్తూ ఉద్యోగం సాధించాలనుకునే అభ్యర్థులకు నమ్మకమైన సంస్థగా పేరు పొందింది. గత సంవత్సరంలోనే బ్యాంకింగ్ రంగంలో పిఒఎస్ఎస్సిలో రెండు జిడి, రైల్వే ఎన్‌టిపిసిలో ఒక టిసి, క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్‌లో విప్రో ఇన్ఫోసిస్ వంటి కంపెనీల్లో ముగ్గురు విద్యార్థులు, ఎంబిఎ, ఎంసిఎలో ప్రఖ్యాత ఆంధ్రా యూనివర్సిటీలో ఇద్దరు విద్యార్థులు సీట్లు సంపాదించినట్టు చేయటం సంస్థ కార్యదీక్షకు నిదర్శనం. అర్థమెటిక్ రీజనింగ్ ప్యూర్ మాథ్స్‌లో 24 సంవత్సరాల అనుభవం గల వెంకట్‌తో పాటు ఇంగ్లీష్ జనరల్ అవేర్నెస్‌లో కూడా అనుభవజ్ఞులైన, నిష్ణాతులైన అధ్యాపక బృందంచే తరగతుల నిర్వహణ.

మొదటి ప్రయత్నంలోనే...

2023లో బిఎస్‌సి హానర్స్ అగ్రికల్చర్ శ్రీకాకుళంలో పూర్తి చేశాను. గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత శ్రీ ఆకాశ కెరియర్స్ లో బ్యాంకింగ్ కోచింగ్‌లో చేరాను. ఈ క్లాసెస్‌లో నేను తక్కువ సమయంలో సన్స్ ఎలా సాల్వ్ చెయ్యాలో నేర్చుకున్నాను. నా మొదటి అటెంప్ట్‌లోనే బ్యాంక్ పిఒ ఎగ్జామ్‌ను తక్కువ సమయంలోనే క్రాస్ చేశాను.

- సిచ్.మౌనిక, బ్యాంకు పిఒ

కార్పొరేట్ ఉచిత వి(మి)ద్య

● ఫీజులు చెల్లించలేక తల్లిదండ్రుల అవస్థలు
● అమలుకు నోచుకోని విద్యాహక్కు చట్టం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విద్యా సంవత్సరం మరో పది రోజుల్లో మొదలు కాబోతోంది. పిల్లలను ఏస్కూల్లో చేర్పించాలా అని తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉండడంతో కొందరు ప్రభుత్వం నుంచి ఏదైనా సాయమందే మార్గం ఉందోమో అని ఆలోచిస్తున్నారు. అటువంటి వారికి విద్యాహక్కు చట్టం అమలైతే కార్పోరేట్ విద్యను కార్పోరేట్ స్కూళ్లలోనే చదుకునేందుకు వీలవుతుంది. అయితే పేద విద్యార్థులు కార్పోరేట్ స్కూల్లో చేరితే వారి ఫీజులు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం సకాలంలో చెల్లించక పోవడం వలన గతేడాది విద్యార్థుల తల్లి దండ్రులకు ఈఫీజులు తలకుమించిన బారమయ్యాయి. అందువల్లే ఈఏడాది కార్పోరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యపై తల్లిదండ్రుల్లో నిరాసక్తత వ్యక్తం చేస్తున్నారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఫీజులు చెల్లించడంలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని అవలంభించక పోవడం వలనే ఈ సమస్యలు తలెత్తుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం కింద దారిద్ర్యరేఖ దిగువన ఉన్న నిరుపేద పిల్లలకు ఒకటో తరగతిలో ప్రవేశాలు కల్పించేందుకు ప్రైవేట్ కార్పొ రేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను కేటాయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. చట్ట ప్రకారం ప్రవేశాలు పొందిన పిల్లల ఫీజుల భారాన్ని ప్రభుత్వమే భరించాలి. పిల్లలకు అమ్మఒడి కింద అందించే సాయంలోని డబ్బులను పాఠశాలల ఫీజులుగా చెల్లించుకోవాలని విద్యాశాఖ అధికారులు నోటిమాటగా చెపుతున్నారు. దీంతో ఉచిత విద్య పట్ల తల్లిదండ్రులు ఆసక్తిని చూపడం లేదు. దీంతో దరఖాస్తు చేసుకున్న వారిలో 30 శాతం వరకు పిల్లలు చేరలేదు.

జిల్లాలో గతేడాది వెయ్యి మందిపైగా పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం కల్పించారు. వారి ఫీజు ఇప్పటివరకు ఆయా పాఠశాలలకు జమ కాలేదు. దీంతో యాజమాన్యాలు ఫీజుకోసం తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. ఎంపిక సమయంలో ఉచితమని చెప్పి ఇప్పుడు ఫీజులు చెల్లించమంటే ఎలా అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్, కార్పోరేటు స్కూళ్లకు చెల్లించాల్సిన ఫీజులు అమ్మఒడి సాయం నుంచి చెల్లించుకోవాలని విద్యాశాఖ అధికారులు చెపుతున్నారు.

ఈ ఏడాది ఇలా..

జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు జిల్లా సమగ్ర శిక్షా అధికారులు ప్రక్రియ పూర్తి చేశారు. మొదటి విడత ఎంపిక ప్రక్రియలో 796 మంది విద్యార్థులకుగాను 611 మందిని ఎంపిక చేశారు. ప్రస్తుతం రెండో రౌండ్ ఎంపిక ఈనెల 7వ తేదీవరకు కొనసాగుతుంది. రెండో రౌండ్‌లో 696 మంది విద్యార్థులకు అవకాశం కల్పించారు. ఈ రౌండ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత మూడో రౌండ్ ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు. విద్యార్థులు వారు నివాసముంటున్న ప్రదేశానికి 3 కి.మీ. పరిధిలో ఉండే పాఠశాలల్లో చేర్పించాలి. దీనికి తోడు గత ఏడాది చేర్చుకున్న విద్యార్థుల్లో 445 మందికి చెందిన ఫీజులు ఇప్పటికీ విడుదల కాలేదు.

ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నాం. మొదటి దఫా ఎంపికైన వారిలో సుమారు 70 శాతం మంది పిల్లలు పాఠశాలల్లో చేరారు. పిల్లల ఫీజుల చెల్లింపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఎంపికైన వారిలో కొందరు చేరకపోవడం వాస్తవమే. వారు రకరకాల కారణాలతో చేరలేదు. రెండో దశ జాబితాలో ఉన్న పిల్లలకు ఈనెల 7లోగా ప్రవేశాలు కల్పిస్తాం. మూడో దఫా ప్రవేశాలకు అవకాశం ఉంది.

- డా.రోణంకి జయప్రకాష్, ఎపిసి, సమగ్ర శిక్ష

విజేతల నిలయం శ్రీసాయి విద్యా మందిర్

శ్రీసాయి విద్యా మందిర్ స్కూల్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

1999లో స్థానిక నారాయణ తిరుమల ప్రధాన అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసాచార్యులు, బొడ్డేపల్లి జగన్నాథరావు (విశ్రాంత బోటనీ ప్రొఫెసర్, ఆర్ట్స్ కాలేజ్), గంటి సూర్యారావు మాస్టారు మహోన్నత, ఆశయంతో ప్రారంభమైన శ్రీసాయి విద్యా మందిర్ నేటికి 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని రజతోత్సవ సంరంభానికి సిద్ధమవుతోంది. నగరంలోని పి.ఎన్.కాలనీ ఎనిమిదో లైన్‌లో ఉండే ఈ స్కూల్ ఎన్నో విజయాలకు చిరునామా. విజయ పథంలో దూసుకుపోతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా రాణిస్తుంది. చదువు అంటే కేవలం మార్కులు, ర్యాంకులు కాదు. వ్యక్తిత్వ వికాసం, విలువలతో కూడిన జ్ఞాన సముపార్జన అత్యంత అవసరమని గుర్తించి అందు కనుగుణంగా విద్యా ప్రణాళికలు అమలు చేస్తోంది. విద్యను వ్యాపారంగా చూస్తున్న ప్రస్తుత రోజుల్లో, నామ మాత్రపు ఫీజులు, నిరు పేద విద్యార్థులకు రాయితీలు పూర్తి మినహాయింపు ఇస్తున్న పాఠశాల. నివసించే ఇంటిలో పేదరికం, తినే తిండిలో పేదరికం, ధరించే దుస్తుల్లో పేదరికం అడ్డు పడొచ్చు... కానీ, విద్యార్థి చదువుకోవడానికి, విద్యాభివృద్ధికి పేదరికం ఎప్పటికీ అడ్డుకాకూడదన్న తనపనతో తన వంతు కృషి చేస్తున్న కరస్పాండెంట్ లక్ష్మణరావు మాస్టారు ఆధ్వర్యాన అప్రతిహతంగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న శ్రీసాయి విద్యా మందిర్‌పై ప్రత్యేక కథనం

ఒత్తిడి లేని చదువులు

విద్యార్థులందరికీ ఒత్తిడి లేని, క్రమశిక్షణతో కూడిన విద్య అందించడమే తొలి ధ్యేయం. ఓ సాధారణ స్థాయి నుంచి ఈ స్థాయికి ఎదిగిన మాస్టారి ప్రస్థానం అనితరం సాధ్యం. శ్రీసాయి విద్యా మందిర్ అధినేత లక్ష్మణరావు మాస్టారు ఓ చిన్నస్థాయి రైతు కూలి నేపథ్యం కోటబొమ్మాళి మండలం డుప్పలపాడు మారుమూల కుగ్రామం నుంచి వచ్చి నేడు ఈ శ్రీసాయి విద్యా మందిర్ ఎన్నో ఉన్నత విలువలకు ఆనవాలుగా మార్చారు. ఇక్కడి నుంచి చదువుకుని వెళ్లిన విద్యార్థులు దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. క్రమశిక్షణ, నమ్మకం ఆత్మవిశ్వాసంతో కూడిన సున్నిత నిర్వహణ, విలువలతో కూడిన బోధనతో పాటే

శాంతి, లక్ష్మణరావుకు అవార్డు అందజేస్తున్న ఎస్ఇఆర్‌టి డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి (ఫైల్)

నిరంతరం విద్యార్థి విషయమై పర్యవేక్షణ అన్నది శ్రీసాయి విద్యా మందిర్ ప్రత్యేకం. విశిష్ట లక్షణం. అదే ఈ సంస్థ ఎదుగులకు, అనితర సాధ్యమైన ఫలితాల సాధనకు దోహదం. అదే ఈ సంస్థ విజయాలకు, విజయ పరంపరకు సోపానం. ఈ ఏడాది విడుదలైన పదో తరగతి ఫలితాల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో ఒక మంచి స్థాయిలో నిలిచిందీ పాఠశాల. ఇక్కడి నుంచి పదో తరగతికి హాజరైన విద్యార్థులంతా ప్రథమ శ్రేణిలో శతశాతం ఉత్తీర్ణత సాధించి ప్రయివేటు పాఠశాలల జాబితాలో ఉన్నత స్థానాన్ని మరోమారు సుస్థిరం చేశారు. జిల్లాకు మకుటాయమానంగా నిలిచారు. ఒకనాడు పి.ఎన్.కాలనీ ఏడో లైనులో చిన్న రేకుల షెడ్డులో ప్రారంభమైన పాఠశాల నేర్పేదిదే మరి! నేర్చుకోవడం... తెలుసుకోవడం.. విజ్ఞానాన్ని సముపార్జించడం... వికాస గతులను విస్తరించడం... విద్యార్థుల మనోగతాన్ని అర్థం చేసుకోవడం... విద్యార్థుల నడవడిని తీర్చిదిద్దుతూ బోధన. వీటితో పాటు నమ్మిన విలువలను ఆచరించడం.. ఆదర్శనీయం అనుకున్నవి.. ఎల్లవేళలా నలుగురికీ చాటి చెప్పే విధంగా నిరూపించడం ఇవన్నీ శ్రీసాయి విద్యా మందిర్ ప్రత్యేకతలు. ఓ సాధారణ స్థాయి విద్యార్థిని సైతం నిరంతర పర్యవేక్షణలో భాగంగా ఉన్నత స్థాయి విద్యార్థితో పోటీపడే విధంగా తీర్చిదిద్దడం ఈ పాఠశాలకే సాధ్యం. ముఖ్యంగా ఒత్తిడి ఉండదు. తల్లిదండ్రులను తలపించే విధంగా ప్రతి విద్యార్థి విషయంలో కేరింగ్ ఉంటుంది. పేరెంట్ ఫ్రెండ్లీగా స్కూల్ ఉంటుంది. బోధన అంతా నిష్ణాతులైన అధ్యాపకులతోనే సాగుతుంది. ఓటమి భయాలు ఏమీ దరిచేరనివ్వని బోధన ఉంటుంది. ఆత్మవిశ్వాసానికి ప్రతీకలుగా నిలిచే విద్యార్థులుగా ఈ ప్రాంగణం నుంచి వెళ్లిన వారు భవిష్యత్ కాలాన మరింతగా రాణించి, తమపై తల్లిదండ్రులు, గురువులు ఉంచిన నమ్మకానికి నిదర్శనమైన నిలుస్తుండడం అభినందనీయం.

27 ఏళ్ల వయసులో 1998 డిఎస్‌సికి ఎంపికై కూడా ఉద్యోగం చేజారడంతో బూరగాపు లక్ష్మణరావు మాస్టారు తన గురువు శ్రీబలివాడ మల్లేశ్వరరావు ఇచ్చిన తనదైన ఆత్మవిశ్వాసంతో ప్రారంభించిన ఈ పాఠశాల ఎందరినో ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దింది. అలానే ఎందరో నిరుద్యోగులకు ఉపాధినీ కల్పిస్తూ... తను బతుకుతూ, మరొకరికి జీవనోపాధి ఇవ్వడం అన్నది ఇవాళ తనకెంతో ఆనందంగా ఉన్న విషయమని లక్ష్మణరావు అంటారు. లివ్ అండ్ లెట్ లివ్ అనేదే తన మోటో అని చెబుతారు. ఉపాధ్యాయుడు ఆదర్శంగా ఉంటేనే పిల్లల నడవడిని కూడా నిబద్ధతతో తీర్చిదిద్దగలరని పదే పదే చెబుతారు. నిబద్ధతకు ప్రాధాన్యం ఇస్తూ, పాఠశాల నిర్వహణలో సమయ పాలన, అలానే విద్యార్థుల అభ్యసన ప్రగతి అన్నవి ఎప్పటికిప్పుడు చూస్తూ మరెందరి వికాసానికో బాధ్యత వహించడం అన్నది సుకృతంగా భావిస్తున్నానని అంటారాయన.

ఉద్యోగం ఉంటే ఒక్కరికే బతుకు.. ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఉపాధి మార్గం వెతికితే అది కొందరికి ఆలంబన. ధైర్యం. పట్టెడన్నం పెట్టే క్రతువు నిర్విఘ్నంగా సాగాలి. అయితే అది అనుకున్నంత సులువు కాదు. ఆ రోజు ప్రభుత్వ కొలువే పరమావధి అనుకుంటే ఈ రోజు ఇంతటి మంచి ప్రాంగణ నిర్మాణం సాధ్యం కాదు. అసలీ కల అన్నది లేకుంటే ఎప్పుడో లక్ష్మణరావు మాస్టారు తన ఊరికో, తన ఇంటికో, తన వీధికో పరిమితమైపోయేవారు. మాస్టారు కొన్ని కలలనే పెట్టుబడి రూపంలో పెట్టారు. ఆశయాలను సాధించాలన్న తపనతో, ఏకైక లక్ష్యంతో సాగారు. కలలను సుసాధ్యం చేసుకుని వేల కుటుంబాల్లో విజ్ఞాన వెలుగులు నింపారు.

ఉద్యోగం పొందడం కంటే ఉన్నతోద్యోగులను, ఉన్నత వ్యక్తులను తీర్చిదిద్దే ఓ ఛాంపియన్స్ కార్ఖానాను రూపొందించాలన్నది మాస్టారి సంకల్పం. పెద్దగా నిధులు లేవు. కుటుంబ నేపథ్యం అంత కన్నా లేదు. ఓ వ్యవసాయ కూలి కుటుంబం నుంచి వచ్చిన ఆయన అనుకున్నదే తడవుగా రేకుల షెడ్డులో పి.ఎన్.కాలనీ ఏడో లైన్‌లో శ్రీసాయి శిశు మందిరం ఏర్పాటు చేశారు. 36 మంది విద్యార్థులతో పాఠశాల ప్రారంభించిన అతి నిరాడంబర వ్యక్తి, అతి సాధారణ వ్యక్తి లక్ష్మణరావు మాస్టారు.

మాస్టారి మాటల్లో చెప్పాలంటే... మన శ్రీసాయి విద్యా మందిర్ నుంచి పదో తరగతి వరకు చదివి వెళ్లిన ఏ ఒక్క విద్యార్థీ సమాజంపై గానీ, తల్లిదండ్రులపై గాని, వివాహమయ్యాక కుటుంబ నిర్వహణలో గాని, వంద శాతం బాధ్యతతో ఉంటున్నారు. ఠాగూర్ సినిమాలో మాదిరిగా మా విద్యార్థులు అన్ని డిపార్ట్‌మెంట్లలో బాధ్యతాయుతంగా మెలుగుతున్నారు. ...ఇదే కదా! మా అందరి జీవిత లక్ష్యమని లక్ష్మణరావు మాస్టారు చెప్పారు.

రిషిత

విలువలు - సంస్కృతి సంప్రదాయాలతో పాటు అత్యాధునిక విద్యా ప్రణాళికలు అమలు చేయడంలో ఏ సంవత్సరానికి- ఆ సంవత్సరం ఎస్ఎస్‌సి ఫలితాలు తిరగ రాయటంలోనూ, తల్లిదండ్రుల, విద్యార్థుల ఆశలు, ఆశయాలను నెరవేర్చటంలోనూ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు మన్ననలు పొందటంలోనూ శ్రీసాయి విద్యా మందిర్ స్మార్ట్ స్కూల్ వారు ముందు వరుసలో ఉంటారని చెప్పడానికి నేటి ఎస్ఎస్‌సి 2024 ఫలితాలే నిదర్శనం. వడ్డి రిషిత అనే అమ్మాయి 600 మార్కులకు 594 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. ప్రతి సంవత్సరం వలె ఈసారి కూడా 100శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ఫలితాల సాధనలో జిల్లాలోనే ఒక ఉన్నతమైన పాఠశాలగా గుర్తింపు తెచ్చుకుంది.

ఆధునిక బోధనకు చిరునామా...

'సంస్కార్' ఇంటర్నేషనల్ స్కూల్

తరగతి గది

ప్రజాశక్తి- శ్రీకాకుళం

సంస్కార్ ఎడ్యుకేషనల్ సొసైటీని వైద్య వృత్తిలో నిష్ణాతులైన ఐదుగురు డాక్టర్లు బి.హరిప్రసాద్, ఎ.శివప్రసాద్, బి.అన్నాజీరావు, పి.మురళీధర్, టి.వేణుగోపాల్‌చే నగరంలో కోడిరామ్మూర్తి స్టేడియం దగ్గర 2018లో స్థాపించారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రానున్న తరాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సదుద్దేశంతో ఆధునిక వాతావరణంలో నాణ్యమైన విద్యను, బోధనను అందిస్తున్నారు. బాధ్యత గల పౌరులను తయారు చేయడంలో సంస్కార్ తోడ్పడుతుంది. తరగతి గదికి మించిన విద్యను నైపుణ్యాన్ని అందించాలనే ఏకైక లక్ష్యంతో సంస్కార్ అడుగులను ముందుకు వేస్తూ అదే బాటలో విద్యార్థులను నడిపిస్తున్నందుకు గర్వకారణంగా ఉంది. మా పాఠశాల సిబ్బంది ఎల్లవేళలా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు స్నేహపూర్వక వాతావరణంలో లక్ష్యసాధనకు నిరంతరం శ్రమిస్తున్నారు.

సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్యం (ఫైల్)

ప్రత్యేకతలు

- పూర్వ ప్రాథమిక దశ సమ్మిళిత పాఠ్యప్రణాళిక (కేం బ్రిడ్జి, మాంటిస్సోరి), విద్యార్థి కేంద్రీకృత విద్యా విధానం, కృతాధార బోధనాభ్యాసనం (ఆక్టివిటీస్, బేస్డ్ లెర్నింగ్)
- విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి ఆటలు, పాటలు, నృత్యాలు ద్వారా విద్యాబోధన... పాఠశాల ప్రాంగణంలో మొత్తం (ఇంగ్లీష్) మాట్లాడడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అనుభవజ్ఞులైన నిపుణులు ఆధ్వర్యాన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం. డిజిటల్ తరగతి గదులు.
- పరిమిత విద్యార్థుల సంఖ్య... ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ... ఒత్తిడి లేని విద్యా విధానం... అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన.

సహ పాఠ్య కార్యక్రమాలు

- ఎవి ల్యాబ్ సైన్స్ ప్రయోగశాల, ప్రాజెక్టులు, క్విజ్, వక్తృత, వ్యాసరచన పోటీలు, కంప్యూటర్ ల్యాబ్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్.

అదనపు బోధన కార్యక్రమాలు

- చెస్, టేబుల్ టెన్నిస్, కరాటే, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, సంగీతం, సంప్రదాయ, వెస్టర్న్ డాన్స్.

హైస్కూల్ ప్రత్యేకత

- (సిబిఎస్ఇ), ఐఐటి వంటి పోటీ పరీక్షలను ఆత్మవిశ్వాసంతో భవిష్యత్‌లో ఎదుర్కొనే విధంగా పిల్లవాడిని తీర్చిదిద్దుట మా ప్రత్యేకత.

కెజి నుంచి పిజి వరకు విద్యాబోధన

ప్రజాశక్తి- టెక్కలి

డివిజన్, నియోజకవర్గ కేంద్రమైన టెక్కలి వంటి పట్టణాల్లో కెజి నుంచి పిజి వరకు ఒకేచోట విద్యాబోధన అందిస్తూ... విద్యార్థి సమున్నత ఆశయంతో భవిష్యత్‌లో ముందుకు వెళ్లాలనే ఉద్దేశంతో బడగల శేషమ్మ అండ్ జగన్నాథరావు విద్యాసంస్థల ఏర్పాటే లక్ష్యమని బిఎస్‌జెఆర్ విద్యా సంస్థల కరస్పాడెంట్ డాక్టర్ కోత మురళీధర్ అన్నారు. టెక్కలి పట్టణంలో మంచి విద్య అందించడానికి సరైన వసతులు, పరిస్థితులు, సౌకర్యాలు లేని తరుణంలో శాలివాహన రూరల్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపన చేపట్టి తద్వారా ఉన్నత విద్యని మొదటగా అందించామన్నారు. విద్య వ్యాపారంగా కాకుండా మంచి లక్ష్యంతో ఆశయాలకు అనుగుణంగా 30 ఏళ్ల క్రితం సంస్థని ఏర్పాటు చేశామన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తమ సంస్థల్లో చదివే విద్యార్థులు ఎందరో నేటి సమాజంలో ఉన్నతమైన భావనలతో, ఆలోచనలతో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారని అన్నారు. విద్యార్థికి చదువుతో పాటు భవిష్యత్‌లో తమ కాళ్లపై తాము నిలబడగలం అనే నమ్మకాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ఒకరిపై ఆధారపడి జీవించడమే గాక స్వయంశక్తితో తాను ముందంజలో ఉండే విధంగా తయారు కావాలన్నారు. ఉన్నత తరగతులతో ఆరంభమైన తమ విద్యా సంస్థల లక్ష్యం ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి తరగతుల వైపు దృష్టి సారించామన్నారు. తమ సంస్థలో ఒకటో తరగతిలో చేరే విద్యార్థి పిజి వరకు చదువుకునే అవకాశాన్ని కల్పించామన్నారు. కొన్ని అనివార్య కారణాలతో మధ్యలో చదువు ఆపివేసే విద్యార్థులకూ మరలా విద్యని అందివ్వాలనే ఉద్దేశంతో గుర్తింపు పొందిన యూనివర్సిటీల ద్వారా దూరవిద్య ద్వారా చదువులు అందిస్తున్నామని చెప్పారు. ఇందుకు అనుగుణంగానే బిఎస్‌జెఆర్ విద్యాసంస్థలను తయారు చేశామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలోనూ మార్పులు చేస్తూ... సమాజానికి అవసరమైన చదువులను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రాథమికస్థాయిలో సిబిఎస్ఇ బోధనతో తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. టెక్కలి ప్రజలకు నమ్మకమైన విద్యను అందివ్వడమే తమ ఉద్దేశమని తెలిపారు.

విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు తెలిపారు.

కె.వెంకటేశ్వరరావు, డిఇఒ

పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో గతేడాది జిల్లాకు రెండో స్థానం దక్కగా, ఈ ఏడాదీ ఆ స్థానాన్ని 93.35 శాతంతో నిలబెట్టుకున్నామన్నారు. పదో తరగతి పరీక్షలకు జిల్లాలో మొత్తం 28,745 మంది విద్యార్థులు హాజరు కాగా, వీరిలో 26,833 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి 22,587 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, ప్రైవేటు స్కూళ్ల నుంచి 6,395 మంది హాజరయ్యారని చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లలో ప్రథమ శ్రేణిలో 17,048 మంది, ద్వితీయ శ్రేణిలో 2,629, తృతీయ శ్రేణిలో 856 మంది ఉత్తీర్ణులు కాగా 1825 మంది ఫెయిల్ అయ్యారని వివరించారు. ప్రైవేటు పాఠశాలల్లో 6,110 మంది ప్రథమ శ్రేణి, 147 మంది ద్వితీయ శ్రేణి, 43 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. పదో తరగతి పరీక్షలకు ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ (ఎపిఆర్ఇఐ) సొసైటీ స్కూళ్ల నుంచి 160 మంది పరీక్షలు రాయగా, అంతా పాసై శతశాతం ఫలితాలు సాధించారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వరంలో నడుస్తున్న ఎపిఆర్ఇఐ సొసైటీ పాఠశాలల నుంచి 986 మంది 954 మంది (96.75 శాతం) ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న ఎపిఆర్ఇఐ సొసైటీ స్కూళ్ల నుంచి 75 మంది పరీక్షలు రాయగా 75మంది శతశాతం పాసయ్యారని చెప్పారు. గిరిజన సంక్షేమశాఖ నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలల నుంచి 668 మంది పరీక్షలు రాయగా, 639మంది (95.66) శాతం ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో 70 శాతం ఉత్తీర్ణత

ప్రభుత్వ పాఠశాలల నుంచి 2,703 మంది పరీక్షలు రాయగా 2347 మంది (86.83 శాతం) పాసయ్యారని తెలిపారు. జిల్లాపరిషత్ పాఠశాలల నుంచి మొత్తం 14,287 మంది పరీక్షలు రాయగా 13138 మంది (91.96 శాతం) ఉత్తీర్నులయ్యారని చెప్పారు. మున్సిపల్ పాఠశాలలకు చెందిన 1285 మంది పరీక్షలకు హాజరు కాగా 1054 మంది (82.02 శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూళ్ల నుంచి 6385 మంది పరీక్షలకు హాజరు కాగా 6,300 మంది (98.67 శాతం) ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లకు తీసిపోని విధంగా సర్కారు బడుల విద్యార్థులు సత్తా చాటారన్నారు.

గుర్తింపు లేని పాఠశాలలపై కఠిన చర్యలు

జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలలను నిర్వహిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పాఠశాల గుర్తింపు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. గుర్తింపు కలిగిన పాఠశాలలు ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. రెన్యువల్ చేసుకోని పాఠశాలల అడ్మిషన్లను నిలిపివేయాలని విద్యాశాఖాధికారులను ఆదేశించామన్నారు.